

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

టిడిపి హయాంలో నాణ్యమైన విద్యను అందించటంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముడవ స్థానంలో నిలిచింది. నేడు అది 19వ స్థానానికి పడిపోయింది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## గ్రానైట్ అక్రమరవాణా అడ్డుకోండి

ఏపి, తమిళనాడు సిఎస్‌లకు చంద్రబాబు లేఖ



కుప్పం నియోజకవర్గంలో గ్రానైట్ మాఫియా అక్రమ రవాణాకు పాల్పడుతోంది. రాజకీయ నాయకుల ప్రమేయం జరిగే ఈ అక్రమ రవాణా కారణంగా రాష్ట్ర ఖజానాకు పెద్దఎత్తున నష్టం వాటిల్లుతోంది అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం

2లో

# జగన్‌కు భయం పరిచయం చేస్తా!

\- యువగళం సభలో లోకేష్ వెల్లడి



'జగన్ మోహన్ రెడ్డికి అసలైన భయం పరిచయం చేసే బాధ్యత నాదే. 2024 తరువాత జగన్ అనే వ్యక్తి ఇంటి నుంచి అడుగు బయటపెట్టకుండా చేస్తా.' అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు నియోజకవర్గంలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. లోకేష్ తన ప్రసంగంలో

2లో

# అధికార 'అహం'కు కౌంట్ డౌన్

ఎన్నికలకు ఏడాది ముందే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభం అయిన సూచనలు కన్పిస్తున్నాయి. అధికార అహం తలకెక్కిన నేతలకు ఓటమి భయం పరిచయం అయింది. ప్రజాకంటక పాలన సుదీర్ఘకాలం సాగదన్న తత్వం బోధపడింది. అధికారపార్టీ అష్టదిగ్బంధనం లో చిక్కుకొని విలవిలలాడుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న ఆర్థిక కష్టాలు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సైతం సకాలంలో చెల్లించలేని స్థితి, వివేకా హత్య కేసుకు సంబంధించి పెద్దల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు, న్యాయవివాదాలు, ఎమ్మెల్యేల తిరుగుబాటు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులలో పెరుగుతున్న ధిక్కార ధోరణి, ఇప్పటికే మొదలైన రాజీనామాల పర్వం, పార్టీ శ్రేణులలో పెరుగుతున్న నైరాశ్యం, గడపగడపకూ కార్యక్రమంలో ఎదురవుతున్న చేదు అనుభవాలు వంటివి అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అన్నీ స్వయంకృతాపరాధాలే. మరో వైపు రోజురోజుకూ పెరుగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట తో పాటు నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

అష్టదిగ్బంధనంతో అధికార పార్టీ విలవిల

తిరుగుబాటు కుంపటి 'జ్వాల'గా మారే సంకేతాలు

'స్థానికం' లోనూ తిరుగుబాట్లు

వేధిస్తున్న వేతనాల సమస్య

పాదయాత్రలో లోకేష్ కు జనం నీరాజనం పడుతున్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు సైతం పర్యటనలను కొనసాగుంచాలని నిర్ణయించారు. ఇంతకు ముందు జరిగిన చంద్రబాబు పర్యటనలకు జనం పోటెత్తారు. దీంతో వైసీపీ పరిస్థితి గోటిచుట్టుపై రోకటిపోటులా మారింది.

**ధిక్కార స్వరాలు**

నిన్న మొన్నటివరకు వైసీపీ అధినేత చెప్పిందే వేదం. నోటిమాటే చట్టం. ఇష్టం వున్నా లేకున్నా పార్టీ శ్రేణులు, అధికార యంత్రాంగం అంతా అందుకు దాసోహం అనాల్సిందే. లేకపోతే వారికి ఇక్కట్లు తప్పవు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి కొమ్ముగాస్తున్న వీరవిధేయులే ఎదురు తిరిగారు. నెల్లూరు జిల్లాలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అయితే ఒకరకంగా వైసీపీ అధినేతకు భక్తుడు అని చెప్పవచ్చు. ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా వ్యాప్తంగా పలుకుబడి గలిగిన నేత. మేకపాటి కుటుంబం పరిస్థితి డోలాయమానంలో వుంది. ఇదే తరహా పరిస్థితి ఇప్పుడిప్పుడే ప్రతి జిల్లాలోనూ కానవస్తోంది. నెల్లూరులో రాజుకున్న తిరుగుబాటు కుంపటి, జ్వాలగా మారే సూచనలు ప్రస్ఫుటం అవుతున్నాయి.

**గుట్టు రట్టు**

రాష్ట్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితి లోగుట్టు పార్లమెంట్ సాక్షిగా బట్టబయలైంది. పరిమితులకు మించిన అప్పులు చేసినట్టు అత్యున్నత చట్ట సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబుగా కేంద్రం స్పష్టం చేసింది. ఈ అప్పుల ఊబి నుంచి బయట పడేసి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే అది ఒక్క చంద్రబాబు కే సాధ్యం అన్న భావన ప్రతి ఒక్కరిలోనూ ప్రబలుతోంది. ప్రధానంగా తటస్థ వర్గాలలో చంద్రబాబు పట్ల సానుకూలత రోజురోజుకూ అధికమవుతోంది. ఇది అధికారపార్టీకి

2లో



సీఎం గారూ, వారి సలహాదారులు మనూరొచ్చేస్తే మనకు ఇల్లు మిగులుద్దా కనక మహాలక్ష్మీ?

# అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్

మూడేళ్లలో రెట్టింపైన రుణభారం

గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ అప్పులు రెట్టింపయ్యాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. మంగళవారం రాజ్యసభలో తెలుగుదేశం సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు. ఆయన ఇచ్చిన లిఖిత పూర్వక జవాబులో ఆంధ్రప్రదేశ్ అప్పుల చిట్టాను పూర్తిగా బహిర్గతం చేశారు. 2019లో ఆంధ్రప్రదేశ్ అప్పులు 2,64,451 కోట్ల రూపాయలుండగా, 2020లో 3,07,651 కోట్లుకు పెరిగిందని మంత్రి వెల్లడించారు. అదే 2021 వచ్చేసరికి 3,53,021 కోట్ల రూపాయలు, 2022లో సవరించిన అంచనాల ప్రకారం 4,42,442 కోట్ల రూపాయలుందని చెప్పారు. రాష్ట్ర ఉద్యోగులకు కూడా జీతాలివ్వలేని స్థితిలో ఉన్న రాష్ట్రప్రభుత్వం అప్పులు చేయడంలో మాత్రం ముందూ వెనకా ఆలోచించకుండా చేసేస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పు 55 వేల కోట్లకు చేరింది. వివిధ కారణాల పేరుతో రోజుకు 205 కోట్ల రూపాయలు అప్పు చేస్తోంది. ఇదే విషయాన్ని విపక్షాలు ప్రశ్నించినప్పుడు ఆరిkథకమంత్రి బుగ్గన రాజేంద్రనాథన రెడ్డి అసలు అప్పులే తేవడం లేదన్నట్లు మాట్లాడతారు. ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల్లో 55,555 కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చింది. 2022-23 మొదటి త్రైమాసికంలో

2లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి

## 12వ రోజు




## 07-02-2023

**బిగువమాసపల్లి, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం (చిత్తూరు జిల్లా)**

**యువగళానికి అడుగడుగునా అడ్డంకులెందుకు సైకోరెడ్డీ?**

ఈరోజు చిత్తూరు కొంగారెడ్డిపల్లి క్యాంప్ సైట్ నుంచి 12వరోజు పాదయాత్ర పాదయాత్ర ప్రారంభించాను. క్యాంప్ సైట్ వద్ద ప్రైవేటుస్థలంలో నా బహిరంగసభను అడ్డుకోవడానికి జగన్ రెడ్డి పోలీసులు అన్ని ప్రయత్నాలు చేశారు. బస్టాండ్, ప్రధాన కూడళ్ల నుండి వచ్చే టీడీపీ కార్యకర్తలు, నాయకులకు ట్రాఫిక్ ఆంక్షలు విధించి సభకు రాకుండా అడ్డుకున్నారు. సభా ప్రాంగణానికి వచ్చే రోడ్లన్నింటినీ పోలీసులు బారికేడ్లతో మూసేశారు. ఇదేంటని ప్రశ్నించిన కొందరు మా కార్యకర్తలు, నాయకులపై పోలీసులు దౌర్జన్యం చేశారు. ప్రైవేటు స్థలంలో ఏర్పాటుచేసిన సభను ఆంక్షలతో అడ్డుకోవాలని చూడటం నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ప్రశ్నించేగళాల గొంతునొక్కేస్తున్న నీ అరాచకాన్ని ఎండగట్టేందుకు ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేసేందుకే నేను పాదయాత్ర చేపట్టాను. 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో చేపట్టిన నా యువగళాన్ని అడ్డుకోవడం నీతరం కాదు జగన్మోహన్ రెడ్డీ!

చిత్తూరులో వరుసగా రెండోరోజు కూడా స్థానిక ప్రజలు, మహిళలు, యువతీయువకులు యువగళానికి సంఘీభావం తెలుపుతూ పెద్దఎత్తున తరలివచ్చారు. చిత్తూరు ప్రజల అభిమానాన్ని మరువలేను. సంజయ్ గాంధీనగర్ లో అన్నాక్యాంటీన్ మూసేసి ఆ స్థానంలో ఏర్పాటు చేసిన సచివాలయాన్ని పరిశీలించాను. 6వ డివిజన్ కు చెందిన మౌలి మాట్లాడుతూ... ప్రభుత్వం మారాక తాము సొంతగా అన్నా క్యాంటీన్ నడుపుతుంటే రోడ్డుమీద మేం గొడవ చేశామంటూ తనతోపాటు గౌస్ బాషా అనే మరో కార్యకర్తపైనా పోలీసులు అక్రమంగా 3కేసులు పెట్టారని వాపోయాడు. ప్రతిరోజూ వందలాదిమంది ఆకలి తీర్చిన అన్నాక్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టకొడ కూడులాగేసిన నువ్వు మనిషివేనా అన్న అనుమానం కలుగుతోంది సైకో రెడ్డీ?!

చిత్తూరు సాంబయ్య కండ్రిగకు చెందిన సూరమ్మ అనే బామ్మ నన్ను కలిసి తనగోడు వెళ్లబోసుకుంది. తన భర్త చనిపోయి ఏడాదిన్నర అయ్యిందని, తనకు వితంతు పెన్షన్ ఇవ్వడం లేదని తెలిపింది. 60 సంవత్సరాల వయసున్న తనకు పనులు చేసుకుని బ్రతికే ఓపిక లేదని, పెన్షన్ కోసం ఆఫీసులు చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన చెందింది. అదేప్రాంతానికి చెందిన జయమ్మ మాట్లాడుతూ తన కొడుకు సంవత్సరం క్రితం చనిపోయాడని, కోడలికి వితంతు పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పింది. పాదయాత్ర దారిలో పట్నం పంచాయతీకి చెందిన పవన్ అనే అన్న నన్ను కలిశాడు. ఊరికి 5కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపై స్థలం ఏంచేసుకోమంటారు సార్ అంటూ వాపోయాడు. అక్కడ ఉండడానికి సౌకర్యాలు లేవు. స్థలం ఎత్తుపల్లాలుగా ఉంది వేరే స్థలాలు ఇవ్వండని ఎమ్మెల్యేను అడిగితే మీకోసం భూమి కొనడానికి నాకేమైనా మీరు డబ్బులిచ్చారా? ఇచ్చింది తీసుకో, లేకపోతే వదిలెయ్ అన్నారని చెప్పాడు. ఇచ్చిన స్థలం రోడ్డుకు 15మీటర్ల ఎత్తులో ఉందని, మెటీరియల్స్ చేరవేసుకునే పరిస్థితిలేదని తెలిపాడు. పేదలగూడు పేరుతో వేలకోట్లు నొక్కేసిన జగన్మోసపురెడ్డీ... పవనన్నకు ఏం సమాధానం చెబుతావ్?

Yours
Nara Lokesh

# అధికార 'అహం'కు కౌంట్ డౌన్

(మొదటిపేజీ తరువాయి)

మింగుడుపడని పరిణామమే.

**స్థానిక సంస్థల్లో చుక్కెదురు**

స్థానిక సంస్థల్లోనూ అధికార పార్టీకి చుక్కెదురవుతున్నది. గ్రామ స్థాయిలో సర్పంచ్ లు ఇప్పటికే తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. పలు జిల్లాలలో రాజకీయాలకు అతీతంగా ప్రత్యక్ష ఆందోళనలకు దిగారు. పలువురు ఎంపీటీసీ లు రాజీనామా బాట పట్టారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్ లు అసమ్మతి గళం వినిపించసాగారు. పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుండటంతో ఏవిధంగా చక్కదిద్దాలో అర్థంగాక అధికార పార్టీ పెద్దలు తలపట్టుకు కూర్చుంటున్నారు. వీటన్నింటికీ తోడు ఉద్యోగుల అంశం ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారింది.

**మార్చి తర్వాత ముమ్మరం**

వైసీపీ మునిగిపోతున్న నావ అని చాలామంది నాయకులు గ్రహించారు. దీంతో కొంతమంది నాయకులు ఇల్లు చక్కబెట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. మరికొంతమంది ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. చాలామందిలో అసమ్మతి గూడు కట్టుకొని వున్నప్పటికీ వేచి చూసే ధోరణిలో వున్నారు. శాసనమండలికి త్వరలో 23 స్థానాలు ఖాళీ కానున్నాయి. వాటిలో ఎన్నికలు జరిగేవి మినహా మిగిలినవన్నీ అధికార పార్టీకే దక్కుతాయి. దీంతో మండలిలో స్థానం కోసం ఎదురుచూస్తున్న ఆశావహులు ముందువెనుక ఆలోచిస్తున్నారు. మార్చి లో జరుగనున్న మండలి ఎన్నికలు ముగిసే నాటికి చాలామంది నాయకులు వైసీపీని వీడగలరన్న చర్చ జరుగుతోంది.

# అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్

(మొదటిపేజీ తరువాయి)

నెలకు 6,172 కోట్ల రూపాయలు అప్పు చేసింది. దొరికిన చోటల్లా అప్పులు చేస్తూ దేశంలోనే అప్పులున్న రాష్ట్రాల్లో మొదటిస్థానంలో ఉందన్నా తప్పులేదు. ఈ విషయంలో విపక్షాల విమర్శలను కొట్టిపారేస్తూ గత మూడేళ్లలో రాష్ట్రప్రభుత్వ అప్పు 1,34,453 కోట్ల రూపాయలేనని వాదిస్తోంది. గత ఆరునెలల్లో ఎఫ్ఆర్ఎంబి పరిమితిని మించి గత తొమ్మిది నెలల్లో 55,555 కోట్ల రుణం చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ కార్పోరేషన్ల పేరుతో తీసుకున్న రుణాలను బహిర్గతం చేయడం లేదు. రుణాల విషయం ప్రస్తావించినప్పుడల్లా డొంకతిరుగుడు సమాధానంతో మొత్తం అంశాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోంది.

# జగన్‌కు భయం పరిచయం చేస్తా!

(మొదటిపేజీ తరువాయి)

జగన్‌పై విరుచుకుపడ్డారు. జగన్ జనం మధ్య తిరగలేకపోతున్నాడు. ప్యాలెస్ పిల్లి ఒక వేళ బయటకొచ్చినా పరదాలు కట్టుకుని తిరుగుతోంది. ప్రజాదరణలో మనం పబ్లిక్ గా తిరుగుతున్నాం. మనది ప్రజాబలం. అని లోకేష్ పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో యువగళం పాదయాత్ర చేయగలుగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ మోహన్ రెడ్డి పని అయిపోయిందని, తెలుగుదేశం ప్రభుత్వం వస్తోందని, అందరి సమస్యలు పరిష్కరిస్తుందని నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నా ప్రచార రథం, మైక్ సీజు చేశారు. జగన్ రెడ్డి నీకు తెలుగుదేశం అంటే ఎందుకు ఇంత భయం? అని ప్రశ్నించారు. టిడిపి మద్దతుదారులని విద్యార్థులపై అటెంటివ్ మర్డర్ కేసులు పెట్టారని, కోర్టు చీవాట్లు పెట్టడంతో వారిని వదిలేశారని చెప్పారు. చట్టాలు ఉల్లంఘించి మరీ టిడిపి కేడర్ , లీడర్లపై కేసులు పెడుతున్న పోలీసు అధికారులపై టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయిస్తామని ప్రకటించారు. తప్పుడు మార్గంలో చట్టాలు ఉల్లంఘించే పోలీసులకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. లోటు బడ్జెట్ తో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సాధించడంలో చంద్రబాబు విశేష కృషి చేశారని, పలు కంపెనీలు రప్పించి 6 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని, మహిళలకు పసుపు కుంకుమ కింద 20 వేలకోట్లు ప్రయోజనాలు కల్పించారని వివరించారు. చాలీచాలని పెన్షన్ తీసుకుంటూ ఇబ్బందులు పడుతున్న అవ్వాతాతలకు పింఛను రూ. 2000కి పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని, ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని, ప్రతీ నెల ఒకటో తారీఖుని జీతాలు చెల్లించామని ఆయన తెలిపారు. బాబు ఒక బ్రాండ్ జగన్ అంటే జైలు, అభివృద్ధి వికేంద్రీకరణని రాష్ట్రానికి పరిచయం చేసింది చంద్రబాబే అని చెప్పారు. రాయలసీమకి కియా, ఫాక్స్ కాన్, సెల్ కాన్, డిక్సన్, అపోలో టైర్స్ వంటి ప్రఖ్యాత కంపెనీలు తెప్పించారు. 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని వివరించారు. రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తున్న సమయంలో ఒక్క చాన్స్ ఇవ్వండని వేడుకుని అధికారంలోకి వచ్చి మోసానికి మానవరూపం జగన్ రెడ్డి అని అందుకే జగన్ మోసపు రెడ్డి అని పేరు పెట్టినట్టు చెప్పారు. జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హెూదా, కడప ఉక్కు ఫ్యాక్టరీ పేరుతో మోసగించాడని ఆరోపించారు. 45 ఏళ్ల దాటిన మైనారిటీ ఎస్సీ,ఎస్టీ, బీసీల మహిళలకు పెన్షన్ ఇస్తానని మోసం చేశాడు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మ ఒడి ఇస్తానని ఛీట్ చేశాడన్నారు. సంపూర్ణ మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానని, కల్తీ మద్యం పారిస్తున్న మోసగాడు జగన్ అని విమర్శించారు. మద్యనిషేధం హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి తన బినామీలతో కల్తీ మద్యం తయారీ, ప్యాకింగ్, రవాణా, సేల్స్ చేయిస్తూ మహిళల తాళిబొట్లు తెంచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ బ్రాండ్ మద్యం ల్యాబుకి పంపామని, పురుగు మందు పంట పొలాల్లో పనిచేస్తుందో లేదో కానీ, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ కొడితే పురుగులు చనిపోతాయని లోకేష్ పేర్కొన్నారు. పెంచుతూ పోతానని హామీ ఇచ్చిన జగన్ పెట్రోల్, డీజల్ ధరలు,పన్నులు పెంచుకుంటూ పోతున్నాడన్నారు. పీల్చే గాలిపైనా జగన్ పన్ను వేస్తాడు, ప్రతీ ఇంటికి వలంటీర్ వచ్చి మిషన్ మూతికి పెట్టి ఉఫ్ ఊదమంటారు, ఎంత గాలి పీల్చారో చూసి పన్ను వేస్తారని విమర్శించారు. హంద్రీనీవా ఆపేశాడు, అమర్ రాజా పక్క రాష్ట్రానికి పంపేశాడు, రిలయన్స్ ని తరిమేసి జగన్ రాయలసీమకు శనిలా దాపురించారన్నారు. వై నాట్ 175 సీట్లు అంటున్న జగన్, వై నాట్ స్పెషల్ స్టేటస్, వై నాట్ జాబ్ క్యాలెండర్, వై నాట్ సీపీఎస్ రద్దు, వై నాట్ పోలవరం, వై నాట్ విశాఖ రైల్వే జోన్, వీటి గురించి కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. పగటి కలలు కంటూ ఉండే జగన్ రెడ్డి పరదాలు లేకుండా బయటకు వస్తే, ప్రజల్లో ఆవేదన తెలుస్తుందని లోకేష్ చెప్పారు. జగన్ పాలనలో ఏపీ లాండ్, శాండ్, వైన్, మైన్ దోపిడీలో నెంబర్ వన్ అయ్యిందన్నారు. డ్రగ్స్, గంజాయి, అప్పుల్లో నెంబర్ వన్ చేశారని చెప్పారు. బాబాయ్ వివేకానందరెడ్డిని చంపింది అబ్బాయ్ జగన్ మోహన్ రెడ్డే అని ఆరోపించారు. సీబీఐ విచారణకి పిలిచిన ప్రతిసారీ ఢిల్లీకి వెళ్లే జగన్ రెడ్డి, ఏ రోజు అయినా రాష్ట్రానికి ఏం ప్రాజెక్టు, నిధులు సాధించాడో చెప్పలేదన్నారు. తనపై ఉన్న కేసులు, బాబాయ్ హత్య కేసు కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారని విమర్శించారు. లెక్కలేనన్ని సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం జగన్ రెడ్డి ప్రత్యేకహెూదా, ఉక్కుఫ్యాక్టరీ, విశాఖ రైల్వేజోన్ గురించి ఒక్కసారైనా అడిగారా? అని ఆయన ప్రశ్నించారు.

**జేసీ శ్రీనివాస్ శాసనసభ్యుడా? భూబకాసురుడా?**

500 కోట్లు ప్రజాధనం దోచిన శ్రీనివాస్, 300 ఎకరాలు మింగేశాడని ఆరోపంచారు. పశువుల మేత భూమినీ మేసేసిన ఎమ్మెల్యే పని అయిపోయిందన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా తాగునీటి పథకం, బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయటంతో పాటు, చిత్తూరు కేంద్రంగా ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చిత్తూరు యూనివర్సిటీ కలని చంద్రబాబు నెరవేరుస్తారని చెప్పారు. లోకేష్‌ని అడ్డుకుంటే యువగళం ఆగదని వెల్లడించారు.

# గ్రానైట్ అక్రమరవాణా అడ్డుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ఒక లేఖ రాశారు. కుప్పం నుంచి తమిళనాడులోని కృష్ణగిరి, వెల్లూరు జిల్లాలకు జరుగుతున్న గ్రానైట్ అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఆ లేఖలో కోరారు. కుప్పం, శాంతిపురం మండలాలలో అక్రమంగా తవ్విన గ్రానైట్ రాళ్లను రాత్రి వేళల్లో తరలిస్తున్నారని చంద్రబాబు చెప్పారు. చిత్తూరు జిల్లాలోని నదిమూర్, ఓ ఎస్ కొత్తూరు, మోట్ల చేను గ్రామాల మీదుగా తమిళనాడుకు గ్రానైట్ అక్రమ రవాణా జరుగుతున్నట్టు చంద్రబాబు ఆ లేఖలో వివరించారు. అదేవిధంగా సరిహద్దులో అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కి సైతం చంద్రబాబు లేఖ రాశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర ధరలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోయారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు దుర్భర జీవితాలు పోవాలి. మంచిరోజులు రావాలంటే చంద్రబాబు రావాలి.
- ఎంఏ షరీఫ్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు



## కార్యకర్తల సమిష్టి కృషితో ప్రజల్లో బలం



నరసాపురం నియోజకవర్గం టిడిపి నియోజవర్గ ఇన్చార్జ్ పోత్తూరు రామరాజు నేతృత్వంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసన మండల ఛైర్మన్ ఎంఏ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోత్తూరు రామరాజు నేతృత్వంలో టిడిపి నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితో పార్టీ ప్రజల్లో బలంగా పుంజుకుంటుంది దీనిపై సమన్వయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ముఖ్యంగా ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలిచి 20 నియోజక వర్గాలలో నరసాపురం నియోజకవర్గం ఒకటిగా ఉండటం పై పోత్తూరు రామరాజుని సమన్వయకం సమన్వయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పట్టణ మండల అధ్యక్షులు జక్కంశ్రీమన్నారాయణ గుబ్బల నాగరాజు, వాతాడ ఉమా. కొప్పడా రవి. కత్తిమండ ముత్యాలరావు. కౌన్సిలర్ పాలూరి బాజ్జి, సర్పంచ్ సంధి నర్సిరావు తదితర సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సతీమణి అచ్చుతమణి మృతి

కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యులు పెద్దాపురం మాజీ శాసనసభ్యులు దివంగత తోట గోపాలకృష్ణ సతీమణి పెద్దాపురం నియోజకవర్గం యువ నాయకులు తోట సుబ్బారావునాయుడు తల్లి అచ్చుతామణి సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో పరమాపదించారు. వారి పార్థివదేహాన్ని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, తదితర ప్రముఖులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తోట సుబ్బారావు నాయుడుని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతితెలియజేశారు.

## గ్రామాల్లో అభివృద్ధి జాడేది? ఇంటూరి

వైసిపి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జాడలు కనిపించడం లేదని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. లింగసముద్రం మండలం వి.ఆర్. కోట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరిగి జగన్ చేతగాని పరిపాలనను వివరించడంతోపాటు స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారని అన్నారు. గెలిచాక ఒక్క మంచి పని కూడా చేయలేకపోయామని వైసిపి సర్పంచులే ఆవేదన చెందుతున్నారని తెలిపారు.



13వ వార్డ్ ఇన్ఛార్జి పలివెల వెంకన్న ఆధ్వర్యంలో 73 బూత్ కన్వీనర్ పలివేల దుర్గాప్రసాద్ ప్రెసిడెంట్ మునిని రాజేష్ ,పలివెల జానకిరమన్న ,గీసాల సత్తిబాబు,గుత్తుల సత్తిబాబు,పి.సురేష్ , వీర్రాజు, కే.రాజు, కే.సూరిబాబు అధ్వరయంలో ! ఇదేం కర్మ ! కారీక్రమమంలో పాల్గొన్నారు.

# వైసిపి పాలనంతా అవినీతి, దోపిడిల మయం: మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



వైసిపి ప్రభుత్వ పాలనంతా అవినీతి దోపిడీల మయమని కాకినాడ నగరంలో అభివృద్ధి తక్కువ అవినీతి ఎక్కువ అనే చందాన పాలన సాగుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ టిడిపి నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ మన కాకినాడకి కార్యక్రమంలో భాగంగా కొండబాబు 12 వ డివిజన్ నందు పర్యటించి ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ దుర్మార్గ పాలనపై కరపత్రాలు పంచారు. ముందుగా జాతిత గాంధీ మహాత్మా, మరియు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ను అవినీతి కార్పొరేషనగా మార్చేసారని, కాకినాడ నగరంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి లేక ప్రజలు తిరగబడతారని తెలిసి ప్రజలకు ఏమి చెప్పాలో తెలియక అధికారులను వెంటేసుకుని పోలీసు బలగాలతో గడపగడపకి తిరుగుతున్నారని. డివిజన్లో సమస్యలపై ప్రజలు నిలదీస్తే ఆప్రాంత వాలంటరీలను వెంటనే తొలగిస్తున్నారని. ప్రజా మద్దతుతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న వైసీపీ దుర్మార్గ పాలనలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి మన కాకినాడకు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని, అందుచేతనే ఎమ్మెల్యే డివిజన్లో తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే సంక్షేమ పథకాలు నిలిపేస్తామని తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే సంక్షేమ పథకాలు వెనక్కి ఇచ్చేయండిని బెదిరిస్తున్నారని, పన్నుల రూపాన ప్రభుత్వానికి మేము చెల్లిస్తున్న సొమ్మును సంక్షేమ పథకాలకు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, డివిజన్ మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, ఒమ్మి బాలాజీ, పేకేటి సూర్య భాస్కరరావు, గంపల లక్ష్మణరావు, కసింకోటి చంద్రశేఖర్, నిద్రబంగి సత్తిబాబు, బాసి రమణారెడ్డి, అన్నవరం, మూగు రాజు, సింహాద్రి, ఎల్ప శ్రీనివాస్, ఎరిపిల్లి రాము, మాదే అందియ్య, మూగు చిన్ని, చోడుపిల్లి సతీష్, సీరం చిన్నా, ఎరుపిల్లి సత్యవేణి, యాదవ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతిభావంతులకు చోటు లేదు : బండారు



రాష్ట్రంలో క్రీడలకు ఆదరణ లేదు. క్రీడాకారులకు గుర్తింపు లేదు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని కనీసం అభినందించాలన్న ఆలోచన ప్రభుత్వ పెద్దలకు లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలం కలవచర్ల గ్రామంలో సోమవారం బండారు సత్యానందరావు పర్యటించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల న్యూజిల్యాండ్‌లో జరిగిన అండర్ 19 మహిళా ప్రపంచకప్ క్రికెట్‌లో సత్తా చాటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న భారత దేశం టీమ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు చెందిన ముస్లిం మైనారిటీ బిడ్డ మొహమ్మద్ షబ్నమ్ ను ప్రభుత్వ పెద్దలు ఎవ్వరు అభినందించకపోవడం రాష్ట్రంలో పరిస్థితిని తెలియజేస్తుందని అన్నారు. క్రీడల పట్ల, క్రీడాకారుల పట్ల, వైసీపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమైందని అన్నారు. అధికారం శాశ్వతం కాదని త్వరలో మీకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించాలని రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి అవ్వాలన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోని గ్రామాల్లోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్లస్టర్ ఇంఛార్జీలు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి రోజుల రావాలంటే చంద్రబాబు రావాలి



వైసిపి ప్రభుత్వంలో నిత్యవసర ధరలు ,పన్నులు, విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోయారని పేద మధ్య తరగతి కుటుంబాలు దుర్భర మైన జీవితాలు అయిపోయాయని మరల మంచి రోజులు రావాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరు రామరాజు అన్నారు. మొగల్తూరు మండలం వెల్లు వారి వీధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటిం టికి వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసు కుంటూ దీనికి మీ అందరి సహకారం కావాలని కోరారు.



తాడేపల్లిగూడెం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వల వల బాబ్జీ ఆర్థిక సహకారంతో వారి ఆధ్వర్యం లో నిర్వహించిన అన్నా క్యాంటీన్ వద్ద స్థానిక టిడిపి నాయ కులతో కలిసి పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రూ.300 కోట్ల భూమిని కబ్జా చేసేందుకు పేర్ని నాని ప్లాన్. వైసీపీ ఆఫీసు పేరుతో ప్రభుత్వ భూమిని దోచుకునే కుట్ర చేస్తున్నారు. ఎవడబ్బ సొమ్మని ప్రజల ఆస్తిని పార్టీ ఆఫీస్‌కి ఇస్తారు.

- కొల్లు రవీంద్ర



# కొడాలి నాని.. నీకు సిగ్గుందా ..!



బడుద్దాయి.. గుడుంబా, క్యాసినో నాని ఈ తల్లులకు, దళిత మహిళలకు సమాధానం చెప్పు ? అంటూ దేవినేని ఉమామహేశ్వరరావు కొడాలి నానిపై మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల మంది నీ తప్పుడు భాషకు సమాధానం చెబుతారు ! జగన్ రెడ్డి బూట్లు నాకుతూ చంద్రబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యులను నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నావు.. అవి ఈ పోలీసులకు కనిపించవు. పేద, దళిత మహిళలు దశాబ్దాల నుంచి అక్కడ ఉంటున్నారు.. సామాన్య మహిళ మాట్లాడుతున్నారు.. నీ అవినీతి గురించి, కోట్ల రూపాయలతో ఎకరాలు ఎకరాలు లేఅవుట్లు వేసుకుని వీళ్ళని ఇళ్ళు ఖాళీ చేయించి రోడ్డున పడేస్తావా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఅవుట్లో కట్టే బిల్డింగ్స్ కి రేటు రావాలని వీళ్ళ ఉసురు తీసుకుంటావా.. ఇవాళ ఎందుకు మాట్లాడటం లేదు ? వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుని, లాలుచి పడి మట్టి తోలుకొచ్చి, లేఅవుట్ల భూములు చదును చేస్తున్నారు. క్యాసినో ఆడినప్పుడు ఈ పోలీసులు పట్టుకోలేదు ఎందుకని ? ప్రశ్నించారు.కొల్లు రవీంద్ర నేను ఐదు సంవత్సరాలు మంత్రులుగా పనిచేశాం.. సిగ్గుందా నీకు బడుద్దాయి జగన్ రెడ్డి నీ పదవి పీకేశాడు. మహానుభావుడు ఎన్టీఆర్ గురించి మాట్లాడతావా? ఆయన చనిపోయినప్పుడు మా దగ్గరే చంద్రబాబు నాయుడు బూట్లు నాకావు కదా ! .చంద్రబాబు నాయుడు గురించి, ఎన్టీఆర్ గురించి మాట్లాడతున్నావా నువ్వు, లేఅవుట్ వారి దగ్గర డబ్బులు తీసుకుని పేద మహిళలకు అన్యాయం చేస్తావా ? రావి వెంకటేశ్వరరావుని స్టేషన్లు తిప్పుతావా ? అలిపిరాల లిఫ్ట్ ఇరిగేషన్ బుడమేరు మీద ఎన్టీ రామారావు గారు పేరు పెట్టి 13 కోట్లు ఖర్చు పెడితే దానికి వైయస్సార్ పేరు పెట్టాడు, ఈ బడుద్దాయికి ఎన్టీఆర్, హరికృష్ణల పేర్లు ఎత్తే అర్హత లేదన్నారు.

# హుందాతనానికి ప్రతీక తంగిరాల సౌమ్య

కనపర్తి శ్రీనివాసరావు



మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పై ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో తెదేపా శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గాన్ని ఫ్యాక్షన్ నియోజకవర్గంగా మార్చడానికి అరుణ్ కుమార్ నానా విధాలుగా ప్రయత్నించటం సిగ్గుచేటన్నారు. మీరు వచ్చిన మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గాన్ని నాశనం చేసారు దానిమీద మాట్లాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి సౌమ్య మీద చేసిన వ్యాఖ్యలను విని మీ కుటుంబం, మీ కుటుంబ సభ్యుల జోలికి నేను రాను అని తంగిరాల సౌమ్య చెప్పారంటేనే అక్కడే తెలిసిపోతుంది ఆమె హుందాతనం అని అన్నారు. నందిగామలో కూడా రౌడీయిజం చేద్దామని ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదన్నారు.

## పేదలకు ఆహారం పంపిణి



సెంట్రల్ నియోజకవర్గ 36వ డివిజన్ పరిధిలోని బాలాజీ పేటలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్‌లో పేదలకు ఆహారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి పేదలకు ఆహారం పంపిణీ చేశారు. అనంతరం బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో కేశినేని శివనాద్ ట్రస్టు ద్వారా సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మొబైల్ అన్న క్యాంటీన్‌లను వివిధ డివిజన్లలో పేద ప్రజలు నివసించేటువంటి ప్రాంతంలో పెట్టి వారి ఆకలి తీరుస్తున్నట్లు తెలియజేశారు.

## కేశినేని నానికి కృతజ్ఞతలు



ఏ కొండూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏ కొండూరు అడ్డరోడ్డులో గల మామిడికాయ యార్డులో నిర్వహించడం జరిగినది. ఎంపీ నిధుల నుండి ఏ కొండూరు మండలానికి బస్సు షెల్టర్లు, సామాజిక భవనాలు,మరియు త్రాగునీటికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ తద్వారా పేద ప్రజలకు సేవ చేస్తున్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస(నాని)కి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ చిన్న చిన్న నాయకుల మధ్య పరపత్యాలను తారతమ్యాలను సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.



## యువగళం పాదయాత్రలో ఆర్‌బీఎస్ పాత్ర

విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆర్‌బీఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (బుద్ధయ్య) అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఆర్‌బీఎస్ పాత్రపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమూరి ఆనంద్‌సూర్య మట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ ద్వారా భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా చంద్రబాబు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను స్థాపించి తద్వారా 5 సంవత్సరాల్లో 285 కోట్లు మంజూరు ఎన్నో వేల బ్రాహ్మణ కుటుంబాల ఆర్థిక అభ్యున్నతి తోడ్పడ్డారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను మూసివేసి బ్రాహ్మణ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ విషయాలను ఆర్‌బీఎస్ సభ్యులు గుర్తుచేసుకుని యువగళం పాదయాత్రకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులందరూ వారి వారి జిల్లాల్లో పాల్గొని నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలియజేయాలని తీర్మానించారు.

## అక్రమ కేసులు అప్రజాస్వామికం

గుడివాడలో 20ఏళ్లుగా నివాసముంటున్న పేదవాళ్ల నివాసాలను వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని, ప్రభుత్వ అధికారులు కుట్రపూరితంగా కూల్చివేయాలను చూడడాన్ని ప్రశ్నించినందుకు గుడివాడ టీడీపీ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని పామర్రు తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పామర్రు టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రావి వెంకటేశ్వరరావును సోమవారం రాత్రి 10గంటలకు పమిడిముక్కల పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారని, రాత్రంతా సంఘీభావంగా పోలీసుస్టేషన్‌లోనే ఉన్నానని పేర్కొన్నారు. కనీసం రావి కుటుంబ సభ్యులను కూడా సంఘీభావంగా వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. ఓ టెర్రరిస్టును తరలించినట్లు నిర్బంధాల నడుమ వెంకటేశ్వరరావును తరలించడం పోలీసుల అత్యుత్సానికి నిదర్శనమని తెలిపారు.



అమరావతి మండలం అమరావతి గ్రామంలో పర్యటించి పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నేట్టేశాడు. పారిశ్రామికంగా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు సీఎం కావాలి.

- ముత్తుముల అశోక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



## గిరిజనులు అభివృద్ధి చెందాలంటే విద్యే మార్గం : మాలేపాటి



ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో ఈరోజు 6వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయు డు విచ్చేయడం జరిగింది. ఆయన మాట్లా డుతూ... స్వర్గీయ నందమూరి తారక రామారావుని గెలిపించిన ఘనత గిరిజనులకే దక్కిందని. టిడిపికి గిరిజనులు వెన్నెముకలా ఉంటారని సంబోధించారు. గిరిజనలు అభివృద్ధి చెందాలంటే విద్యే మార్గమని సూచించారు. తమ పిల్లలు చదువుకునేలా ప్రతి గిరి జన కుటుంబ పెద్దలు అనుకుంటే మార్పు త్వరితగతిన వస్తుందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిపై, అలాగే నిన్న చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడిన అనిల్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా చంద్రబాబు నాయుడుని నక్క అన్న వారు కుక్క తో సమానమని, బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తి మగాడిగా పుట్టి ఉంటే కావ లికి రమ్మని సవాల్ విసిరారు. అంత కుమించి మాట్లాడే సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదని ఇప్ప టికైనా వైసీపీ నాయకులు నోరు అదుపులో ఉంచుకుని మాట్లా డాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పోలా వెంకటరమణ. జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్. జిల్లా రైతు ఉపాధ్యక్షు లు బొట్లగుంట శ్రీహరి నాయుడు. కడప జిల్లా పార్లమెం ట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవికుమార్. టిడిపి జిల్లా అధికా ర ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరా వు. కావలి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు. ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు. గిరి జన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకగుంట్ల నరసింహు లు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్టీ నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గిరిజన మహిళలు ఉన్నారు.



పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 27వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్

# సమన్వయంతో పని చేసి పార్టీని బలోపేతం చేద్దాం: నక్కా అనంద్‌బాబు



అమర్తలూరు మండలం మోపర్రు గ్రామంలో ఈరోజు మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనంద్ బాబు ఆధ్వర్యంలో "రచ్చబండ" జరిగినది. ఈ సంద ర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. "రచ్చబండ" కార్యక్రమం ప్రారంభించి గ్రామంలోని ప్రతి ఇంటికివెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను. అసమర్థతను ప్రజలకు తెలియచేయాలి. టిడిపి ప్రతిష్టాత్మకంగా "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరిని బాధించే అంశాలలో ముఖ్యంగా నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యావసర ధరలు.మహిళల భద్రత. మద్యపానం మాదకద్రవ్య సమస్య. కరెంటు సమస్య. కుంటుపడిన అభివృద్ధి,నిధుల దుర్వినియోగం,ఇసుక మాఫియా. గిట్టుబాటు ధరలురాజధాని రాజకీయాలు . తాగునీటి సమస్య అవినీతి,నిలకడలేని పాలన. సైకో పాలన పోవాలి-సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. సైకిల్ పాలన కావాలని ప్రజలలో స్పష్టంగా కనబడుతుంది. రాబోయే తరాల కోసం చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలి.

ముఖ్యంగా మేము ఇచ్చిన కరపత్రం లో ప్రజల నుండి లిఖిత పూర్వకముగా తీసుకున్న తర్వాత వారి మొబైల్ నెంబర్ నుండి "మాతో కలిసి పోరాడేందుకు 091 92612 92612 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వండి. 091 92612 92612 మిస్డ్ కాల్ ఇచ్చి ఈ వైసీపీ ప్రభుత్వం పై మన నిరసనను తెలియచేయాలి. వచ్చే ఎన్నికల్లో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించాలి. ఈ వైసీపీ ప్రభుత్వంపై పోరాడడానికి యువత. మహిళలు, రైతులు..అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి. రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, వైఫల్యాల గురుంచి ప్రజలలో అవగాహన కల్పించాలి అని అన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్ ఎన్ని ఆరాచకాలుకి పాల్పడిన ఎదుర్కొనేందుకు తెలుగుదేశం నేతలు సిద్ధం కావాలి అని అన్నారు. మన మోపర్రు గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.

# జగన్ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారు



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జి మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం కంభం మండలం తురిమెళ్ళ గ్రామ పంచా యతీ నందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కంభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు తోట వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలపై పన్నుల పోటుతో దండ యాత్ర చేస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇటువంటి రాక్షస పాలనతో జనం విసిగిపోయి రోడ్ల మీదకు వస్తున్నారు. ఈ నరకాసుర పాలనకు త్వరలోనే చరమ గీతం పడనున్న రాష్ట్ర ప్రజానీకం. రాష్ట్రం బాగుపడాలన్నా, భవిష్యత్తు బాగుండాలన్నా తెలుగుదేశం పార్టీతోనేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టేశాడు జగన్ రాష్ట్రం పారిశ్రామికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నా ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుంది. ప్రజల్లో ఆ నమ్మకం రోజు రోజుకూ బలపడుతుంది. రాష్ట్రమంతటా ఒకటే మాట సైకో పోవాలి.. సైకిల్ రావాలి. అని తెలిపారు.

## ఇంటింటికి వెళ్లి వైసిపి వైఫల్యాలను తెలియజేయాలి : మాలేపాటి

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని వారికి భరో సా కల్పిస్తామని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని పార్టీ ఇన్చార్జ్ శ్రీ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట గ్రామం నందు పార్టీ నాయకులు. పల్లపోలు రామకృష్ణ రెడ్డి, చాగంటి రామకృష్ణ, కొల్లారెడ్డి జనార్ధన్, జంపాని వెంక య్య నాగులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవని ప్రస్తుత ధరలు చూస్తే మండిపోతున్నాయని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో రేషన్ షాప్ లో అన్ని సరు కులు ఇచ్చేవారని. పండగ వస్తే చంద్రన్న సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక లు ఇచ్చేవారని, గత 4 సంవత్స రాలనుండి అవేవి ఇవ్వడంలేదని. కనీసం మా సమస్య లు పట్టించుకునే నాయకులే లేరని గుర్తుచేసుకున్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి అని గ్రామం లోని మహిళలు, యువకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు టి ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు దుత్తా వెంకయ్య,పెనుమల్లి శ్రీనివాసులు రెడ్డి,పచ్చబోట్ల చిన్న,కత్తుల శ్రీకాంత్,మైనార్టీ అధ్యక్షుడు నజీర్ బాషా. ఎస్సి సెల్ అధ్యక్షుడు చెంతాటి రాజశేఖర్. యువత అధ్యక్షుడు. పచ్చబోట్ల సురేంద్ర ,హర్షత్ రెడ్డి, చాట్ల రాజేష్ ,వేగురు కిషోర్, కట్ట నవీన్,వల్లెపు వెంక టేశ్వర్లు ఐటీడీపి అధ్యక్షుడు కావలి జగన్మోహన్ రావు, గుంజి అశోక్,కావలి శీనయ్య గుండాల సుకు మార్. చేరుకూరు మస్తాన్. నాటకారని కోటయ్య. అల్లపాకాల రవి.కార్యకర్తలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఫోన్ ట్యాపింగ్ పై తాను మాట్లాడినందు వల్లే భద్రత తొలగించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ఆనం లకు కూడా ఇదే విధంగా భద్రత కుదించారు. - పయ్యావుల కేశవ్



# నంద్యాల ప్రజల దప్పిక తీర్చండి

మాజీ ఎమ్మెల్యే భూమా



రాబోయే వేసవి కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలనీ అమృత్ పదకం పూర్తి చేసి నంద్యాల ప్రజల నీటి కష్టాలు తీర్చాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం నంద్యాల మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ని కలిసి నీటి సమస్య పై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడతూ 80శాతం పూర్తి అయిన అమృత పథకం పూర్తి చేసి ఇంటింటికి మెరుగైన నీటి సరఫరా చేయాలని కోరామన్నారు. అలాగే ఫిబ్రవరి నెలలో నీటి సమస్య తీరుస్తానని గతంలో కమీషనర్ హామీ ఇచ్చిన మేరకు పనులు పూర్తి చెయ్యాలని కోరామన్నారు. విద్యుత్ సమస్యలు, పైప్ లైన్ సమస్యలు సాకుగా చూపించి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఈ సందర్భంగా భూమా కమీషనర్ నీ కోరారు. త్వరలోనే అన్ని సమస్యలు అధిగమించి ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు భూమా తెలిపారు. భూమా వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలి, మనోహర్ రెడ్డి, జయ ప్రకాష్, సుబ్బరాయుడు, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

# బుగ్గ వంతెనలు సాధించే వరకు పోరాటం ఆగదు

అఖిలపక్షం



కడప నగరంలోని బుగ్గ వంక సుందరీకరణలో భాగంగా రెండు అతి పురాతనమైన బ్రిడ్జిలను తొలగించడం జరిగింది. ఈ బ్రిడ్జిలు ఒకటి మురాదియనగర్ లోని షహ్మారియ మస్జిద్ నుండి గుర్రాలగడ్డ కు గుర్రాలగడ్డ నుండి చౌటుపల్లె నబి కోట మురిదియ నగర్ ప్రాంతాలను కలుపుతూ ప్రజలు మార్కెట్ వెళ్లడానికి అలాగే గవర్నమెంట్ గర్ల్స్ కాలేజీకి విద్యార్థినులు ఆ దారి గుండా సులువుగా నడుచుకుంటూ కాలేజ్ వెళ్లడానికి అనువైన మార్గంగా ఉండేదీ. మరో బ్రిడ్జి నాగరాజు పేట లోని బాదుల్లా సాహెబ్ మకాన్ నుండి పాత లా కాలేజీ వీధి వరకు కలుపుతూ ఉండేది. ఈ రెండు బ్రిడ్జిలు రాకపోకలకు సౌకర్యంగా ఉండేవి. అవి లేని కారణంగా ప్రజలు కష్టాలుపడడమే కాకుండా రోజువారీ జీవితంలో ఖర్చు విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడమే కాకుండా కల్లబొల్లి వాగ్దానాలు చేసింది. ఇందులో భాగంగా మొదట రూ.6 కోట్లు ఒకో బ్రిడ్జి నిర్మాణం కోసం విడుదల చేస్తున్నామని సుష్క వాగ్దానం చేసి ప్రజలను మభ్యపెట్టింది. వేచి చూసిన ప్రజలు విసిగి అఖిల పక్షం వద్ద తమ సమస్య పరిష్కారం కోరుతూ ఉద్యమానికి నాంది పలికారు. డిప్యూటీ మేయర్ భర్త కమీషనర్ ద్వారా 20 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపుతున్నామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఉద్యమ కార్యాచరణ లో భాగంగా షాహమిరియ మసీదు వద్ద నిర్మించి తలపెట్టిన బ్రిడ్జిని త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య పేద వర్గాలకు చెందిన ప్రజలు నివసించే ఈ ప్రాంతంలలో బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడంలో దశాబ్దాలుగా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బ్రిడ్జిలు లేక ఇక్కడి ప్రజలు రోజువారి వ్యాపారాలు చేసుకోలేక తీవ్ర అవస్థలు గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పాలకుల వద్ద మాత్రం అవసరం లేకుండా పెద్ద పెద్ద రోడ్లు నిర్మించడం భావ్యమా అని ప్రశ్నించారు ఇక్కడి ప్రజల సత్వర అవసరం నిమిత్తం బ్రిడ్జిలలో వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ , సిపిఐ చంద్ర వెంకట శివ బాదుల్లా . సిపిఎం నుండి రామ్మోహన్, ఓబులేసు చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి అలీ ఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి శ్రీనివాసులు, బిఎస్పీ పార్టీ నుండి గుర్రప్ప, ఎస్ ఆర్ సి కన్వీనర్ బాబు, జనసేన నుండి గౌస్, లోక్‌సత్తా నుండి దేవర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, మల్లాపల్లి గ్రామ పంచాయతీ, బుగానిపల్లి, బుగానిపల్లి తండా, కొత్తపల్లి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఓటర్ లిస్టును పరిశీలించండి

ఓటర్ లిస్టు ప్రకారం ఉన్న మార్పులు చేర్పులపై వివరించి సంబంధిత ఎవిడెన్స్ లను ఆయనకు అందజేసి వాటిని పరిశీలించి సరిచేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు రాజంపేట సబ్ కలెక్టర్‌ని కోరారు. 2022వ సంవత్సరం ఓటర్ లిస్టును మండల టిడిపి నేతల ద్వారా పూర్తిగా వెరిఫై చేయించి చనిపోయిన, డబల్ ఎంట్రీ, ఊరు వదిలి వెళ్ళి పోయిన వారివి ఓట్లను గుర్తించి వాటిని సంబంధిత మండల తహాశీల్దార్ ఫామ్-7 లో, కొత్త ఓటర్లని ఫామ్-6 లో పొందుపరిచి అందజేశామని, కానీ 2023 ఓటర్ లిస్టులో పలు అంశాలతో మేము తీసేయమని ఇచ్చిన వాటిని పరిశీలిస్తే కనీసం 10% ఓట్లను కూడా పరిశీలించి తొలగించ లేక పోయారని, ఇప్పటికైనా ఓటర్ లిస్టును పూర్తిగా పరిశీలించి మేము ఇచ్చిన ఎవిడెన్స్ లను పరిగణలోకి తీసుకొని వాటిని వెరిఫై చేసి తొల గించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పలు వురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కట్టుగుట్టపల్లిలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి'

రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ రమేష కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం లోని దేవపట్ల గ్రామం కట్టుగుట్టపల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు చిన్నరెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిచడం జరిగినది. గ్రామ అధ్యక్షుడు భయా రెడ్డిఖాదర్ హుస్సేన్, ఆర్ శంకరవెంకటరమణారెడ్డి , ఓర్స్ వెంకటరమణ, ఆదినారాయణ విశ్వనాథరెడ్డి , గట్టు శంకర మల్లారపు లక్ష్మయ్య అనిల్ కుమార్, నాగూర్ చిన్న రెడ్డి గ్రామ తెలుగుదేశం నాయకులు మహిళలు పాల్గొన్నారు.



కడప మైదుకూరు (మం) జాండ్లవరం లో దళితుల భూముల్లో టీనీ చెట్లను ధ్వంసంచేసిన వైసీపీ నాయకులు రఘురామిరెడ్డి, ఎల్లారెడ్డి లు. 50 మంది అనుచరులతో దౌర్జన్యం. టీనీ చెట్లను పెకలించి ట్రాక్టర్ల లో తీసుకెల్లారంటూ కన్నీటి పర్యంతమైన దళిత రైతులు. భూములను పరిశీలించిన పుట్టా సుధాకర్ యాదవ్.

రాష్ట్రీయం
చైతన్యరథం
https://www.telugudesam.org/



"ఎస్సీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన అరాచక సర్కారు తీరుపై దళిత సమాజం మండిపడింది. టిడిపి ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలు ఎందుకు రద్దు చేశారో వైసిపి మంత్రులు సమాధానం చెప్పాలి. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## ఆంక్షలతో వేధింపులు: దీపక్ రెడ్డి



1నుండి మీటింగ్‌కు అనుమతి కోరితే 4-6వరకే నిర్వహించాలని డీఎస్పీ ఇచ్చారు. చెప్పిన సమయంలోపు మీటింగ్ జరపాలి లేకుంటే మీటింగ్ రద్దు చేస్తామని డీఎస్పీ 30ఆంక్షలు విధించారని ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి విమర్శించారు. అన్నింటికంటే బాధాకరమేమంటే బస్టాండ్, గాంధీ సర్కిల్ వద్ద సభకు వచ్చే కార్యకర్తలను సభాప్రాంగణం నిండిపోయిందని వెనక్కి పంపేశారు. సభాప్రాంగణం రోడ్లన్నీ బారికేడ్లు పెట్టి సభకు రాకుండా అడ్డుకున్నారు. మీడియా అని చెప్పి పాదయాత్రలో ఇంటెలిజెన్స్ వ్యక్తి వీడియోలు రెండు రోజుల నుండి కెమెరాతో తీస్తున్నారు. తవణంపల్లి మండలంలో ఇళ్ల స్థలాలు కొండలపై ఇచ్చారు. 15మీటర్ల ఎత్తు ఉండడం వల్ల ఎవరూ ఇళ్లు కట్టలేని పరిస్థితి. స్థలాలు కొనేందుకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పెద్దిరెడ్డి దోచుకున్నారని కార్యకర్తలు చెబుతున్నారు. 6వ డివిజన్ లో పేదవాళ్లకు అన్న క్యాంటీన్ ద్వారా భోజనం పెట్టినందుకు టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. సాంబయ్య కండ్రిగ ప్రాంతంలో జయమ్మ, నూకమ్మ కుటుంబాల్లో పెన్షన్ సమస్యలు ఉన్నాయి. అత్త, కోడళ్లకు విడివిడి రేషన్ కార్డులు ఇవ్వడం లేదు. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్ లు లేవు. కనీసం దేవాలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్లు వేసే పరిస్థితి లేదన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి



క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప కలెక్టరెట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టీడీపీ స్టేట్ క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు ఎం. పి. సురేష్ విలేకరుల సమావేశములో తెలిపారు. జగన్ సర్కార్ ఏర్పడి దాదాపు 4 సంవత్సరాలవతున్నా కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా లేకుండా నిధులు డైవర్ట్ చేయడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేసారు.

## ముద్దు కృష్ణమనాయుడు ఐదో వర్ధంతి

పుత్తూరు పట్టణంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు ఐదో వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగిరి నియోజకవర్గ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ తన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# కొల్లు అరెస్ట్ అన్యాయం



మాజీ మంత్రి కొల్లు రవీంద్రను పోలీసులు అరెస్టు చేయడం చాలా అన్యాయమని నక్కపల్లి మండలం టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం నక్కపల్లిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో టిడిపి నాయకులను, ప్రజలను, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఇందులో టిడిపి బిసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, గోసల చిన తాతారావు, డీఎల్ పురం ఎంపీటీసీ కె. కనకారావు, గింజాల శ్రీను, యేడిద సత్యనారాయణ, గరికిన సింహాద్రి, రాము తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టులు చేయడం మానుకోవాలి**

విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలి. కానీ, తమ సొంత పార్టీ కార్యాలయాలకు ధారాదత్తం చేసే విధంగా చర్యలు చేపట్టడం మంచి పద్ధతి కాదన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాలా సర్వనాశనం చేశాడని, విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. నాణ్యమైన విద్యను అందించడంలో రాష్ట్రాన్ని మూడవ స్థానం నుండి 19వ స్థానానికి దిగజార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విద్యా దీవెన పేరుతో ఇస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్‌ను సరిగ్గా అందించకపోవడం కారణంగా జీసీ విద్యార్థులు సుమారు 30 వేల మంది పీజీ విద్యకు దూరమయ్యారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో 10వ తరగతి 93.3%గా ఉన్న ఉత్తీర్ణత శాతం, జగన్ హయాంలో 64 శాతానికి పడిపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు గోడలకు రంగులు వేసినంత మాత్రాన విద్యాభివృద్ధి చెందిందా అని ప్రశ్నించారు. పేర్లు మార్చడం, రంగులు వేయడంపైన ఉన్న శ్రద్ధ.. విద్యార్థుల భవిష్యత్తుపై చూపించాలన్నారు.

## మల్లాపల్లి పంచాయతీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, మల్లాపల్లి గ్రామ పంచాయతీ, బుగానిపల్లి, బుగానిపల్లి తండా, కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బి. కె. పార్థసారథి ఇంటింటికీ వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువగళం సభకు టిడిపి నేతలు స్థల పరిశీలన

కార్వేటినగరం మండలంలో జరగబోవు యువగళం పాదయాత్ర కు సంబంధించి డీ. ఎం. పురం పంచాయతీలో ఎస్.ఎన్.కండ్రిగ వద్ద భోజన విరామానికి స్థలాన్ని కార్వేటినగరం మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్రకు అన్ని విధాలుగా సభను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం బీ. సి. సెల్ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి రాధా కృష్ణ యాదవ్, మాజీ వైస్ ఎం. పీ. పీ తోటి రవి కుమార్, జిల్లా ఎస్. సి. సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోవింద రాజులు మండల ఉపాధ్యక్షులు సోము, యువత అధ్యక్షులు తోటి మురళి, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సందాని, టీ. ఎన్. ఎస్. ఎఫ్. మండల కార్య నిర్వాహక కార్యదర్శి ఆనంద్ మరియు తెలుగు దేశం పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు టిడిపి అండగా ఉంటుంది: పుట్టా



పేదల పంటలను నాశనం చేసిన వైసిపి అరాచకపాలనకు రోజులు దగ్గరపడ్డాయని పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మైదుకూరు మండలం జాండ్లవరం గ్రామంలో ఎస్సీభూముల్లో వున్న చీనీ చెట్లను వైసిపి నాయకులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జీ మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం ఎస్సీ భూములను పరిశీలించారు. వైసిపి నాయకులు 50 మందితో దౌర్జన్యం చేసి చీనీ చెట్లను పెకలించి ట్రాక్టర్లలో తీసుకెళ్లారంటూ పుట్టా సుధాకర్ యాదవ్ ఎదుట రైతులు కన్నీటి పర్యంతమైయారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ. ఎస్సీలను వైసిపి సర్కార్ దగా చేస్తోందని, పేదల పంటలను ధ్వంసం చేయటం దుర్మార్గమని. వైసిపి విధ్వంస రాజకీయానికి రోజులు చెల్లాయని, బాధితులకు టిడిపి అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1897



జాకీర్ హుస్సేన్ జయంతి. భారతదేశానికి మూడవ రాష్ట్రపతి పనిచేశారు. 1963లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



ఎం.ఎల్.ఏ గా...

15 మార్చి 1978న మొదటిసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

బుధవారం, 8 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



### కృష్ణార్జునులు

తెలుగు చలన చిత్ర చరిత్రలో అత్యధిక మల్టీ-స్టారర్ సినిమాలలో నటించి వాటిలో అత్యధిక సినిమాలు 100 రోజులు ఆడిన ఘనత ఒక్క ఎన్.టి.ఆర్ & ఏ.ఎన్.ఆర్ లకే సాధ్యం వారిద్దరూ కలసి నటించిన 14 సినిమాలలో 9 సినిమాలు 100 రోజులు పైబడి ఆడినవి.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ఇక జగన్ టార్గెట్ ప్రైవేట్ కాలేజీలు

జగన్ హిట్‌లిస్టులో ఉన్న వారిని ఎవరిని ఉపేక్షించరేమో. ఉద్యోగులు, టీచర్లు ఇలా ఏ ఒక్కరిని వైసిపి నేత వదిలిపెట్టలేదు. తను అనుకున్నది జరిగే వరకు నిద్రపోయే రకం కాదు జగన్. ఇప్పుడు ఆయన దృష్టి విద్యాసంస్థలపై పడింది. ప్రమాణాలు పాటించడం లేదని కారణంతో ఎప్పుడు పడితే అప్పుడు కాలేజీల గుర్తింపు చేస్తామంటూ వైసిపి చేస్తున్న హడావుడి విద్యా వ్యవస్థను మరింతగా దిగజారుస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. నిజానికి ప్రమాణాలు లేని కాలేజీలు ఈ పాటికి మూతపడాలి. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వాటిని కొనసాగిస్తున్న ప్రభుత్వం నాణ్యత అంటూ ఆకస్మాత్తుగా ప్రైవేటు విద్యాసంస్థలపై కత్తి కట్టినట్టు చర్యలకు దిగుతుంది. ఈ విషయంలో అయితే విద్యా సంవత్సరం ముగిశాక చర్యలు చేపట్టాలి అలా కాకుండా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక అడ్మిషన్లు చేపట్టే బోయే ముందు అనాలోచితంగా తీసుకున్న వేటు నిర్ణయం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఉన్నత విద్యాశాఖ ఈ ఏడాది ఎప్పుడు లేని విధంగా అడ్మిషన్లలో తీవ్ర జాప్యం చేసింది. కాలేజీల అఫిలియేషన్లకు ఆన్లైన్ విధానం తేవడంతో అడ్మిషన్లు ఆలస్యం అయ్యాయి. దానితో ఈ సంవత్సరం డిగ్రీ అడ్మిషన్లలో డిసెంబర్ వరకు కొనసాగాయి. మేనేజ్మెంట్ కోటా సీట్లకు జనవరిలోనూ అడ్మిషన్లు నిర్వహించారు. కన్వీనర్ కోటా అడ్మిషన్లకు ముందు 140 డిగ్రీ కాలేజీలను జీరో అడ్మిషన్ కేటగిరిలో పెట్టారు. దానిపై యాజమాన్యాలు కోర్టుకు వెళ్లారు. దీనితో మరింత జాప్యం చోటు చేసుకుంది. ఈ జాప్యం కారణంగా గత ఏడాది డిగ్రీలో రెండు 2.6 లక్షల మంది చేరితే ఈసారి ఆ సంఖ్య 1.4 లక్షలకు పరిమితమైంది. అంటే ఏకంగా లక్ష మందికి పైగా డిగ్రీ విద్యకు దూరమైనట్టు లెక్క వైసిపి ప్రభుత్వం అర్థం పర్థం లేని నిర్ణయాలతో విద్యా వ్యవస్థను నాశనం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నది. అడ్మిషన్లలో కనీసం 10 శాతం వృద్ధి నమోదు కావడం సహజం. అందుకు విరుద్ధంగా రాష్ట్రంలో డిగ్రీ పీజీ అడ్మిషన్లు తగ్గిపోయాయి. కాలేజీలపై వేటు పడడంతో డిగ్రీ విద్యార్థులు తగ్గిపోతే, రియంబర్స్మెంట్ రద్దు చేయడంతో పీజీ కోర్సుల్లో విద్యార్థులు తగ్గిపోయారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయం. సగం మంది విద్యార్థులు కూడా లేకుండా కాలేజీల నిర్వహణ ఎలాగని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీల విషయంలో జగన్ ప్రభుత్వం తరచుగా వేటు అనే పదం ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంది. చెప్పినట్టుగా వింటే ఇక్కడ ఉంటారని హెచ్చరించే వైఖరి ప్రదర్శిస్తూ ఉంది. ఇప్పటికే ఫీజులు తగ్గిపోవటంతో నష్టాలు వస్తున్నాయని లబోదిబోమంటున్న ప్రైవేట్ కాలేజీలో యాజమాన్యాలకు సర్కారు తీరుతో దిన దిన గండంగా మారింది. గత మూడు ఏళ్లకు నిర్ణయించిన ఫీజులు ముగిసిపోతున్నందున వచ్చే ఏడాది నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రాబోతున్నాయి. మళ్ళీ దాదాపు పాత ఫీజులనే సర్కార్ సరిపుచ్చుతుందేమోనన్న ఆందోళన కాలేజీ యాజమాన్యాలను పట్టిపీడిస్తోంది. ఇదే జరిగితే పక్క రాష్ట్రాలకు వెళ్లటమే మంచిదన్న ఆలోచన కూడా యాజమాన్యాలలో కనిపిస్తున్నది.

## ఏపి 'పంచాయతీ'లలో నిధుల 'పంచాయితీ'



దృష్టికోణం

శ్రీనివాస ప్రసాద్

గ్రామపంచాయతీ లలో అభివృద్ధి అడుగంటింది. టిడిపి హయాంలో పండుగ వాతావరణంతో కళకళ లాడిన పంచాయతీలు ప్రస్తుతం నిధుల లేమితో వెలవెల బోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా విచిత్ర పరిస్థితి గ్రామాలలో నెలకొని వున్నది. పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన నిధుల కేటాయింపులు యధావిధిగానే జరుగుతున్నాయి. అయినా ఆ నిధులు దారి మళ్ళటంతో పల్లెకు కష్టం వచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే పంచాయతీల పట్ల విలన్‌లా మారిన విచిత్ర పరిస్థితి నెలకొని వున్నది. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు విడుదల చేసినప్పటికీ. అవి అందుబాటులో లేకపోవటం అన్నది ప్రభుత్వమే కృత్రిమ కొరత సృష్టి కారణంగానే నని చెప్పవచ్చు. ప్రభుత్వ అవసరాలకు పంచాయతీ నిధులు వాడుకోవడంతో మూడున్నరేళ్ళకు పైగా ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ జరుగలేదు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్దే నేటికీ కానవస్తోంది. చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడు ఆర్థిక సంఘం నిధులు వ్యయంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) క్రింద పెద్ద ఎత్తున పనులు జరిగాయి. దీనివల్ల గ్రామాలు అభివృద్ధి చెందటంతో పాటు అత్యధిక శాతం మందికి ఉపాధి లభించింది. అయితే ప్రభుత్వం మారాక ఆ పనులకు బిల్లులు చెల్లించక పోవటంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చివరకు హై కోర్టు ఆదేశాలతో, అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెల్లించాల్సి వచ్చింది. టిడిపి హయాంలో గ్రామాలలో పనులు ఏ స్థాయిలో జరిగాయి అనేందుకు ప్రభుత్వం చెల్లించిన బిల్లులే సాక్ష్యం. 2014 నుంచి 2019 వరకు వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక సంఘం కేటాయింపులు ఏటేటా పెరుగుతూ వచ్చాయి. మొత్తం ఐదేళ్ల చంద్రబాబు పదవీకాలంలో రూ.6,667.34 కోట్లు విడుదలయ్యాయి. జాతీయ ఉపాధిహామీ పథకం కోసం మరో రూ.24,717 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగింది. ఈ నిధులను సక్రమంగా వినియోగించు కోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా కేటాయింపులను పెంచుతూ వచ్చింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ దాదాపు 26 వేల కిలోమీటర్ల పొడవునా పంచాయతీరాజ్ రహదారులను అభివృద్ధి చేసి దేశంలోనే ఒక రికార్డు సృష్టించారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి తారుమారైంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా నిధుల కేటాయింపు యధావిధిగా జరిగింది. టిడిపి హయాంలో కంటే అధికంగా నిధుల కేటాయింపు జరిగింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఆర్థిక సంఘం నిధుల రూపంలో రూ.7,659 కోట్లు, నరేగా పథకం క్రింద రూ. 25,477 కోట్లు కేటాయించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక వైపు అధికంగా నిధులు విడుదల కావటం మరోవైపు ఆ నిధులు మా ఖాతాల నుంచి మాయమయ్యాయి అని గ్రామ సర్పంచ్‌లు గగ్గోలు పెడుతుండటంతో ఆర్థికసంఘం, నరేగా పథకం క్రింద నిధుల కేటాయింపు ఉద్దేశం దెబ్బతిన్నది. దీనిపై పలువురు సర్పంచ్‌లు మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. తమ ఖాతాలలో నిధులు మాయమైనందున సైబర్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. దేశంలో మరెక్కడ లేని విధంగా ఏపిలో గ్రామ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగావుంది.

# ప్రజావాణి



రాష్ట్ర ప్రజలంతా వైసిపి దుర్మార్గాలు, పోలీసుల దుశ్చర్యలను గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారు.

- దీపక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ





## టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు

శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత మునిరామయ్య టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఆయనతో పాటు అయన కుమారుడు ప్రవీణ్ కూడా టీడీపీ జండా కప్పుకున్నారు. ముని రామయ్య శ్రీకాళహస్తి ఎమ్మెల్యే గా, తుడా ఛైర్మన్ గా పని చేశారు. ప్రవీణ్ వైసీపీ స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ గా ఉన్నారు. వీరితో పాటు వైసీపీ కి చెందిన మరో 22 మంది నేతలు కూడా టీడీపీలో చేరారు. టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జి బొజ్జల సుధీర్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. వైసిపి ప్రభుత్వ విధ్వంస పాలనను నిరసిస్తూ ఆ పార్టీ వీడినట్లు నేతలు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం తోనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుంది అని మాజీ ఎంఎల్ఏ మునిరమయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## దావులూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

తెనాలి నియోజకవర్గం  కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో జరిగిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు,దోపిడీ పై,పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు గురించి తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో మిమ్మల్ని బాధించే అంశాలు ఏవి అని వారిచే డిక్లరేషన్ పూర్తి చేయిస్తున్న మాజీ మంత్రివర్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు.కార్యక్రమంలో తూములూరు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## అక్రమ క్వారీపై పోరాటం

చేబ్రోలు  మండలంలో జరుగుతున్న అక్రమ క్వారీ  మీద తెలుగుదేశం పార్టీ తరుపున  పోరాటం చేస్తాం, ప్రజలను చైతన్యవంతం చేస్తాం, కాలానుగుణంగా పరిస్థితులను బట్టి అవసరమయితే కలెక్టరేట్ ని కూడా ముట్టడిస్తాం . ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని పట్టణంలోని ( నిడుబ్రోలు) 11 వార్డులో జరిగిన మీడియా సమావేశం లో  తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్.

# ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించిన డీఎస్పీలను సస్పెండ్ చేయాలి : వర్ల



ఏది చట్టం, ఏది న్యాయం, ఏది నిజం, ఏది అబద్ధమని ఆలోచించలేని దుస్థితిలో పోలీస్ వ్యవస్థ ఉంది. గుడివాడ, మచిలీపట్నం డీఎస్పీల తీరుని డీజీపీ సమర్ధిస్తారా? చట్టవ్యతిరేకంగా, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించిన డీఎస్పీలను తక్షణమే సస్పెండ్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ  జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పటినుంచీ రాష్ట్ర పోలీస్ వ్యవస్థ రోజురోజుకి దిగజారిపోతోంది. అధికారపార్టీవారు దున్నపోతు ఈనిందంటే, దూడను కట్టేయడానికి పోలీస్ వ్యవస్థ పరుగులు తీస్తోంది. దున్నపోతు ఈనదని చెప్పలేని దుస్థితిలో పోలీస్ వ్యవస్థ ఉండటం సిగ్గుచేటు. మచిలీపట్నం, గుడివాడ డీఎస్పీల తీరుని డీజీ రాజేంద్రనాథ్ రెడ్డి సమర్థిస్తారా?  మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్నినాని చెప్పాడని, స్థానిక డీఎస్పీ దేవాదాయభూమి విషయంలో చట్టవిరుద్ధంగా, ముఖ్యమంత్రి ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేస్తాడా? ఎవరో తాగుబోతు ఎమ్మెల్యే చెప్పాడని గుడివాడ డీఎస్పీ, టీడీపీనేత రావి వెంకటేశ్వరరావుని అరెస్ట్ చేసి ఏచట్టప్రకారం రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచాడు? గుడివాడ డీఎస్పీ, మచిలీపట్నం డీఎస్పీలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునుంచీ రాష్ట్ర పోలీస్ వ్యవస్థ తీరు నానాటికీ తీసికట్టుగా తయారైందని, టీడీపీనేతల అక్రమ అరెస్ట్ ల విష యంలో చట్ట వ్యతిరేకంగా, రాజ్యాంగ, ప్రజాస్వామ్యవిరుద్ధంగా వ్యవహరించిన గుడివాడ, మచిలీపట్నం డీఎస్పీలను కోర్టుబోనులో నిలబెట్టి తీరుతామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తేల్చి చెప్పారు. దేవాదాయభూమిలో వైసీపీ కార్యాలయ నిర్మాణం చేపట్టడాన్ని అడ్డుకున్నాడని, మాజీమంత్రి కొల్లురవీంద్రను అరెస్ట్ చేస్తారా? నిన్న మచిలీపట్నంలో జరిగినదాన్ని, గుడివాడ ఘటనను పోలీసులు సమర్థించు కోగలరా? స్థానిక ఎమ్మెల్యేలు చెప్పిందే పోలీసులకు చట్టమా? మచిలీపట్నంలో 5.35ఎకరాల దేవాదాయభూమిని మాజీమంత్రి పేర్నినాని తన పలుకుబడితో పీడబ్ల్యూడీ పోరంబోకు స్థలంగా మార్చేశారని ఆయన మండిపడ్డారు.

# అంగన్‌వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలి



అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించకుంటే వారి ఆగ్రహం చవిచూడటం ఖాయమని , అరకొర జీతంతో పనిచేస్తున్న అంగన్ వాడీ సిబ్బంది పనిభారం పెంచిన జగన్ రెడ్డి, మెనూ అమలుతో టార్గెట్లు విధిస్తూ, ముఖఆధారిత యాప్ పేరుతో వారిని వేధిస్తున్నాడని  టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి పాలనలో, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల తో పాటు, అంగన్ వాడీ సిబ్బంది పరిస్థితి కూడా అగమ్యగోచరం గా మారిందని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికారసమిత రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీ త  తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు . అధికారంలోకి రాకముందు జగన్ రెడ్డి, అంగన్ వాడీలకు లెక్కకుమిక్కిలి హామీలిచ్చాడు. ముఖ్యమంత్రి అయ్యాకేమో వారి జీవితాలను రోడ్డునపడేశాడు. నిన్నటికి నిన్న లక్షా20వేల మంది అంగన్ వాడీ సిబ్బంది రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేయడం, ఈ ప్రభుత్వంలో అంగన్ వాడీల దీనస్థితిని తెలియచేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే దానికంటే అంగన్ వాడీలకు ఎక్కువ జీతం ఇస్తానన్న జగన్ రెడ్డి, సీఎం అయ్యాక కేవలం వెయ్యిరూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నాడు. ధనదాహంతో ముఖ్యమంత్రి అంగన్ వాడీ కేంద్రాలను గాలికివదిలేస్తే, సిబ్బంది, చిన్నారుల యోగక్షేమాలను విచారించాల్సిన  స్త్రీశిశు సంక్షేమశాఖామంత్రి, ల్యాండ్ సెటిల్మెంట్లు, కమిషన్లు దండుకునేపనిలో నిమగ్నమయ్యారు. అంగన్ వాడీ సిబ్బంది కష్టాన్ని గుర్తించింది చంద్రబాబు ఒక్కడేనని ఘంటాపథంగా చెప్పగలమని ఆమె అన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా ?

## మంత్రి మేరుగకు ఎం.ఎస్ రాజు సవాల్

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయడంలో చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి మీకు ఉందా? దీనిపై బహిరంగ చర్చకు మీరు సిద్ధమా? ప్లేస్ నువ్వు చెప్పినా, మమ్మల్ని చెప్పమన్నా రెడీ. మీ వేమూరు రమ్మన్నా వస్తాం అంటూ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు సవాల్ విసిరారు. ప్రభుత్వాన్ని చర్చకు ఆహ్వానించడానికి ఏపీ పౌరుడైతే చాలు అనే కనీస అవగాహన లేని వ్యక్తి ఏపీకి సాంఘిక సంక్షేమశాఖ మంత్రికావడం దౌర్భాగ్యమని ఎం.ఎస్.రాజు అన్నారు. దళితులకు వైసీపీ చేస్తున్న మోసంపై బహిరంగ చర్చకు రావాలని జగన్ కు నారా లోకేష్ సవాల్ విసిరారని దీనికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున స్పందించారు. ప్రభుత్వాన్ని చర్చకు ఆహ్వానించడానికి ఏం అర్హత ఉందన్నారు. ప్రభుత్వాన్ని చర్చకు ఆహ్వానించడానికి ఏపీ పౌరుడైతే చాలు అనే కనీస అవగాహన లేని వ్యక్తి ఏపీకి సాంఘిక సంక్షేమశాఖ మంత్రికావడం దౌర్భాగ్యం.లోకేష్ ఎమ్మెల్సీ అనే స్పృహ కూడా మంత్రికి లేదంటే ఆశ్చర్యం.    మంత్రి పదవిని, సీటును కాపాడుకునేందుకు మంత్రి నాగార్జున లోకేష్ ను ఇష్టారాజ్యంగా తిట్టారు.రూ.7వేల కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తే మంత్రి నోరెత్తలేదు. బెస్ట్ అవెయిలబుల్ పాఠశాలలు రద్దు చేసినప్పుడు కనీసం మాట్లాడలేదు అని అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

గత ఐదేళ్లలో ఎల్‌పీజీ సిలిండర్ ధర 42 శాతం పెరిగింది. ప్రభుత్వం ప్రజలకు అందించే సబ్సిడీ మొత్తం 92 శాతంకి తగ్గింది. పెట్రో ఉత్పత్తులపై విధిస్తున్న పన్నులే కారణం.

- రామేశ్వర్, కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి



# ప్రజలతో మమేకమే మహామంత్రం బీజేపీ మీట్‌లో మోదీ ఉద్బోధ




మంగళవారం జరిగిన పార్టీ ఎంపీల సమావేశంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోరాటానికి బీజేపీ నేతలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోల్ మంత్రాన్ని అందించారు. పార్టీ అభ్యర్థులు ఓటర్లను చేరటీస్తే, 'అధికార వ్యతిరేకత ఉండదని' ఆయన అన్నారు. పార్టీ ఎంపీలు తమ నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలతో మమేకమై ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రకటన తర్వాత జరిగిన తొలి బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. "బడ్జెట్‌లో పేదలు, అణగారిన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చా"మని ఆయన అన్నారు. ఎంపీలందరూ వారి నియోజకవర్గాలకు వెళ్లి "బడ్జెట్ నుంచి ప్రజలకు ఏమి పొందారు అనే దాని గురించి ప్రజలతో మాట్లాడండి" అని ఆయన కోరారు. ఓటర్లను చేరవేయడం ప్రాముఖ్యాన్ని ప్రధాని గతంలో కూడా నొక్కి చెప్పారు. గత నెలలో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గంలో ఆయన లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ నేతలను కోరారు. "మనకు 400 రోజుల సమయం ఉంది (లోక్‌సభ ఎన్నికల వరకు). ప్రజలకు సేవ చేయడానికి చేయగలిగిన ప్రతిదీ చేయాలి. మనం చరిత్ర సృష్టించాలి." అని రెండురోజుల సమావేశంలో బీజేపి సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. ఎన్నికల పరిశీలనలు లేకుండా సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని ప్రధాని మోదీ బీజేపీ సభ్యులను కోరారు. బీజేపీ ఇకపై కేవలం రాజకీయ ఉద్యమం కాదని, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మార్చడానికి కృషి చేస్తున్న సామాజిక ఉద్యమమని సెషన్‌కు హాజరైన 350 మంది పార్టీ సభ్యులతో ఆయన అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. దాని పదేళ్ల పాలనపై ఏదైనా అధికార వ్యతిరేక సెంటిమెంట్‌ను అధిగమించాలని భావిస్తోంది. 2014లో 282 స్థానాలు, 2019లో 543 మంది సభ్యుల పార్లమెంటులో 303 సీట్లు గెలుచుకుంది.

# పార్లమెంట్ పనిచేయాలన్నదే మా కోరిక: కాంగ్రెస్



అదానీ-హిండెన్‌బర్గ్ సమస్యపై పార్లమెంటులో గందరగోళం మధ్య కాంగ్రెస్ సభ్యులు మంగళవారం మాట్లాడుతూ, ప్రతిపక్షాలు ఉభయ సభలు పనిచేయాలని కోరుకుంటున్నాయని, అయితే ప్రభుత్వం భయపడుతోందని, జేపీసీ విచారణ డిమాండ్‌ను లేవనెత్తడానికి కూడా అనుమతించడం లేదని అన్నారు. పార్లమెంట్‌లో దుమారం చెలరేగేందుకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. అమెరికా ఆధారిత కార్యకర్త షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని గ్రూప్‌పై మోసపూరిత లావాదేవీలు, షేర్ల ధరల తారుమారు సహా ఆరోపణలు చేయడంతో అదానీ గ్రూప్ స్టాక్‌లు అబద్ధాలుగా కొట్టిపారేశారు. ఈ ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సోమవారం, కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనను నిర్వహించి, ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ వరుసగా మూడోరోజు పార్లమెంటు ఉభయ సభలతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి కార్యకలాపాలను స్తంభింపజేసింది.

## రేపు హిల్లరీ క్లింటన్ ఎల్లోరా సందర్శన



అమెరికా మాజీ సెక్రటరీ ఆఫ్ స్టేట్ హిల్లరీ క్లింటన్ మంగళవారం మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకు చేరుకోనున్నారు. అక్కడ ఆమె బుధవారం ప్రపంచ ప్రఖ్యాత ఎల్లోరా గుహలను సందర్శించనున్నారు. గత రెండు రోజులుగా గుజరాత్ పర్యటనలో ఉన్న క్లింటన్ మంగళవారం మధ్యాహ్నం ఔరంగాబాద్ చేరుకుని, రాత్రి బస చేసేందుకు ఖుల్తాబాద్ పట్టణానికి వెళ్లనున్నారు. బుధవారం ఆమె దేశంలో 12వ జ్యోతిర్లింగంగా పేరొందిన ఘృష్ణేశ్వర్ ఆలయాన్ని, ఎల్లోరా గుహలను సందర్శిస్తారని అధికారి తెలిపారు. ఔరంగాబాద్ పర్యటన సందర్భంగా ఆమె భద్రత కోసం దాదాపు 100 మంది పోలీసులను మోహరించనున్నట్లు ఆయన తెలిపారు.

సోమవారం, దివంగత కార్యకర్త ఎలా భట్ స్థాపించిన సెల్ఫ్ ఎంప్లాయిడ్ ఉమెన్స్ అసోసియేషన్‌తో కలిసి వాతావరణ మార్పులపై పోరాడేందుకు మహిళల కోసం 50 మిలియన్ డాలర్ల గ్లోబల్ క్లైమేట్ రెసిలెన్స్ ఫండ్‌ను క్లింటన్ ప్రకటించారు. ఈ ఫండ్ వాతావరణ మార్పులతో పోరాడేందుకు మహిళల కమ్యూనిటీలకు శక్తినిస్తుందని, కొత్త జీవనోపాధి వనరులు, విద్యను అందించడంలో సహాయపడుతుందని ఆమె అన్నారు.

## కన్నీళ్ళు పెట్టుకున్న మోదీ

పార్లమెంటులో మంగళవారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్నీళ్లు పెట్టుకున్నారు. టర్కీ సిరియాలలో సోమవారం సంభవించిన భూకంపాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని గుర్తు చేసుకున్నారు. మనోజ్ తివారీ మాట్లాడుతూ, బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం పార్లమెంటులో జరిగిందని, టర్కీ సిరియాలలో భూకంపాల వల్ల జరిగిన విధ్వంసం గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమకు వివరించారని చెప్పారు. ఆయన తీవ్ర భావోద్వేగానికి గురై, కన్నీటిపర్యంతమయ్యారని తెలిపారు. 2001లో గుజరాత్ లో సంభవించిన భూకంపాన్ని, ఆనాటి విధ్వంసాన్ని, ప్రజల కష్టాలను ఆయన గుర్తు చేసుకున్నారని చెప్పారు. గుజరాత్ భూకంపం వల్ల దాదాపు 13 వేల మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే కారణంతో టర్కీ ప్రజల కష్టాలను మోదీ అర్థం చేసుకోగలరన్నారు.

## లౌకిక దేశంలో ద్వేషానికి తావులేదు : సుప్రీంకోర్టు

ద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. లౌకిక దేశంలో మతం ఆధారంగా ద్వేషపూరిత నేరాలకు తావులేదని పేర్కొంది. ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో విద్వేషపూరిత ప్రసంగంపై దాఖలైన వ్యాజ్యాన్ని విచారిస్తున్న సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ కేఎం జోసెఫ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. ఈ కేసు 2021 జూలైలో ఆరోపించిన ద్వేషపూరిత నేరానికి గురైన 62 ఏళ్ల కజీమ్ అహ్మద్ షెర్వానీకి సంబంధించినది. తనను హింసించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ అతను సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి నిరాకరించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా విక్టోరియా గౌరి ప్రమాణం

మద్రాసు హైకోర్టు ఎల్. విక్టోరియా గౌరీని అదనపు న్యాయమూర్తిగా మంగళవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజా ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే ద్వేషం అనే కారణంతో ఆమె పదవికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించనుంది. మతపరమైన మైనారిటీలకు వ్యతిరేకంగా ఆమె ప్రసంగించారనే అభియోగంపై సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉంది. ఉదయం 10:35 గంటలకు హైకోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రమాణస్వీకారం జరిగింది. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా విక్టోరియా గౌరీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

చేసిన తప్పులు సరిదిద్దుకుని, మళ్లీ బలమైన దేశంగా నిలబడాల్సిన అవసరముంది. మునుపెన్నడూ లేని విధంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాం, గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాం.

- రణిల్ విక్రమసింఘే, శ్రీలంక అధ్యక్షుడు



# 100 సార్లు కంపించిన భూమి

## మరిన్ని భూకంపాలు రావొచ్చు అధికారుల అంచనా





తుర్కియేలో నిన్న 7.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన తర్వాత నుంచి ప్రకంపనలు ఆగడంలేదు. రిక్టర్ స్కేల్‌పై 4 అంతకంటే తీవ్ర స్థాయిలో 100 సార్లకు పైగా భూమి కంపించింది. ఈ విషయాన్ని అమెరికా జియోలాజికల్ సర్వే విభాగం ప్రకటించింది. తొలుత భారీ భూకంపం వచ్చిన తర్వాత చిన్నచిన్న ప్రకంపనలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులో కూడా 5.0-6.0 తీవ్రతతో మరికొంతకాలం పాటు ఈ ప్రకంపనలు రావొచ్చని వారు పేర్కొన్నారు. దీంతో ఇప్పటికే దెబ్బతిన్న భవనాలు కూలవచ్చని తెలిపారు. దీంతో సహాయక బృందాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

ఏ వీధి చూసినా శవాలతోనో, గాయపడినవారి రోదనలతోనో కనిపిస్తూ మనసును కలిచివేసే ఘటనలు. సోమవారం తెల్లవారుజామున, మధ్యాహ్నం రెండుసార్లు టర్కీ సిరియాలను కుదిపేసిన భూకంప మృతుల సంఖ్య శిథిలాలు తొలిస్తున్న కొద్దీ పెరుగుతూనే ఉంది. తాజా సమాచారం ప్రకారం మృతుల సంఖ్య 4,300కు చేరింది. శిథిలాలను పూర్తిగా తొలగిస్తేగానీ వాస్తవ సంఖ్య బయటపడదని అధికారులు చెబుతున్నారు. టర్కీ వారం రోజుల జాతీయ సంతాప దినాలు ప్రకటించింది. టర్కీలో మృతుల సంఖ్య 2,921కి, సిరియాలో 1,400కి పైగా మృతదేహాలు బయటపడ్డాయి. భూకంపంపై టర్కీ, సిరియా సహాయాన్ని అందించడానికి ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. నాటో మిత్రదేశాల నుంచి టర్కీ సహాయం కోరింది. సోమవారం తెల్లవారుజామున గాజియాంటెప్ సమీపంలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. మధ్యాహ్నం తర్వాత కొత్త 7.5 ప్రకంపనలు సంభవించాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలో కనీసం 2,921 మంది మరణించారని, 15,834 మంది గాయపడ్డారని టర్కీ యొక్క విపత్తు ఏజెన్సీకి చెందిన ఒక అధికారి తెలిపారు. భూకంపాల తర్వాత టర్కీని ఆదుకునేందుకు యూరోపియన్ యూనియన్ సహాయం చేస్తోంది. 17 యూరోపియన్ యూనియన్ దేశాల నుంచి దాదాపు 20 రెస్క్యూ టీమ్‌లు టర్కీ చేరుకుంటున్నాయి. రెండవ దశగా అత్యవసర వైద్య బృందాలను పంపించే అవకాశాన్ని పరిశీలిస్తోందని యూరోపియన్ యూనియన్ ప్రతినిధి తెలిపారు. ఇప్పటికే టర్కీకి స్పానిష్ నుంచి సహాయక బృందం చేరుకుంది. అయితే, సిరియాలో పరిస్థితి భిన్నంగా ఉందని, ఇది యూరోపియన్ యూనియన్ పౌర రక్షణ యంత్రాంగాన్ని ప్రభావితం చేసినట్లుగా కనిపిస్తోంది. ఇందుకోసం సిరియా నుంచి అభ్యర్థనను యూరోపియన్ యూనియన్ ఆశిస్తోంది.

## మళ్లీ కిమ్ అదృశ్యం, ఆరోగ్యంపై మళ్లీ ఊహాగానాలు?



గత నెలరోజులుగా ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ప్రత్యక్షంగా కనిపించడం లేదు. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్యాంగ్ ఈ వారంలో నిర్వహించతలపెట్టిన సామూహిక సైనిక కవాతులకు ఆయన హాజరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారం పొలిట్‌బ్యూరో సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదని దక్షిణ కొరియాకు చెందిన ఎన్ న్యూస్ తెలిపింది. ఆయన అలా చేయడం ఇది మూడోసారి. అతని దీర్ఘకాల అదృశ్యం అతని ఆరోగ్యం గురించి ప్రశ్నలను లేవనెత్తుతోందని వార్తలు వస్తున్నాయి. షెడ్యూల్ చేసిన కవాతు కొరియన్ పీపుల్స్ ఆర్మీ 75వ వ్యవస్థాపక వార్షికోత్సవం సందర్భంగా ఈ వారంలో కవాతును నిర్వహించనున్నారు. సాధారణంగా, కిమ్ జోంగ్ ఉన్ ఉత్తర కొరియా అణ్వాయుధాలు, క్షిపణి కార్యక్రమం గురించి మాట్లాడటానికి ఇలాంటి సంఘటనలను వినియోగించుకుంటారు.

## బాధితులకు భారత్ చేయూత



వేలాది మంది మరణాలకు కారణమైన భూకంప బాధిత ప్రాంతానికి సహాయక బృందాన్ని పంపుతున్నట్టు భారత్ ప్రకటించింది. భూకంపం వల్ల టర్కీలో దాదాపు రెండువేల మందికి పైగా మరణించారని, వేలాది మంది గాయపడ్డారని వార్తలు అందుతున్న నేపథ్యంలో బాధితులకు అండగా నిలవాలని భారత్ నిర్ణయించింది. ఈ మేరకు టర్కీకి వెంటనే సెర్చ్ అండ్ రెస్క్యూ, వైద్య బృందాలను సహాయక సామగ్రిని పంపుతామని భారతదేశం తెలిపింది. భూకంపంపై టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన ట్వీట్‌పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ ప్రాణ నష్టం, ఆస్తినష్టం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటిస్తూ టర్కీ ప్రజలకు భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందని, ఈ విషాదం నుంచి కోలుకునేందుకు అన్ని విధాలుగా సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, ఘోరమైన భూకంపం తర్వాత యూరోపియన్ యూని యన్ టర్కీకి రెస్క్యూ బృందాలను పంపింది. మరో ట్వీట్‌లో భూకంపం సిరియాను కూడా ప్రభావితం చేసిందని తెలుసుకోవడం తనకు చాలా బాధ కలిగించిందని ప్రధాని మోదీ అన్నారు.

## టిబెటన్ పిల్లలపై చైనా అణచివేత చర్యలు

ఐక్యరాజ్యసమితి/జెనీవా: టిబెటన్‌ను బలవంతంగా సమీకరించే విధానంపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిపుణులు ఆందోళన వ్యక్తం చేయడంతో చైనాలోని సుమారు పది లక్షల మంది టిబెటన్ పిల్లల్ని వారి కుటుంబాల నుంచి వేరుచేసి ప్రభుత్వ ఆధ్వర్యంలోని బోర్డింగ్ పాఠశాలల్లో చేర్చారు. అణచివేత చర్యల వరుస ద్వారా ఆధిపత్య మెజారిటీలోకి గుర్తింపు కోసం ఇటువంటి చర్యలకు పాల్పడుతోంది. టిబెటన్ విద్యా, మత, భాషా సంస్థలపై అణచివేత చర్యల ద్వారా ఆధిపత్యం సంపాదించాలన్నది చైనా ఆలోచన. రెసిడెన్షియల్ స్కూల్ సిస్టమ్ ద్వారా టిబెటన్ ప్రజలను సాంస్కృతికంగా, మతపరంగా, భాషాపరంగా అణిచివేసే లక్ష్యంతో చైనా ప్రభుత్వ విధానాల వల్ల టిబెటన్ మైనారిటీకి చెందిన మిలియన్ల మంది పిల్లలు ప్రభావితమవుతున్నారని నిపుణులు తెలిపారు.

## హార్వర్డ్ లా రివ్యూ అధ్యక్షురాలిగా భారతీయ-అమెరికన్ విద్యార్థిని



హార్వర్డ్ లా స్కూల్‌లో రెండో సంవత్సరం భారతీయ-అమెరికన్ విద్యార్థి ప్రతిష్టాత్మక హార్వర్డ్ లా రివ్యూ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ప్రతిష్టాత్మక ప్రచురణ 136 సంవత్సరాల చరిత్రలో ఈ స్థానానికి ఒక మహిళను ఎన్నుకోవడం ఇదే ప్రథమం. 1887లో స్థాపించిన హార్వర్డ్ లా రివ్యూకు 137వ అధ్యక్షురాలిగా అప్సర అయ్యర్ ఎన్నికయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇది విద్యార్థులు నిర్వహించే పురాతన న్యాయ స్కాలర్‌షిప్ ప్రచురణల్లో ఒకటి. లా రివ్యూ ప్రెసిడెంట్‌గా కథనాలను సమీక్షించే, ఎంచుకునే ప్రక్రియలో ఎక్కువ మంది సంపాదకులను చేర్చుకోవడం, అధిక నాణ్యత పని కోసం ప్రచురణ సంస్థ ఖ్యాతిని నిలబెట్టడం ఆమె కర్తవ్యమని అయ్యర్ ది క్రిమ్సన్ నివేదికలో తెలిపారు.

సౌందర్య సాధనాలతో తాత్కాలికంగా ఆకర్షణ పెరిగేది వాస్తవమే.. కానీ, వాడకం మితిమీరితే చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతాం! వీటి తయారీలో ఉపయోగించే రసాయనాలు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి.





# సహజ వనరులే ఉపాధికి ఊతం

ధార్వాడ్ జిల్లాలోని కుందగోళ్ తాలూకాలోని తీర్థగ్రామం 38 ఏళ్ల జీజీ జాన్ స్వస్థలం. నాలుగేళ్ల క్రితం స్వయం సహాయక బృందంలో సభ్యురాలిగా చేరే అవకాశం ఉందని తెలిసి దరఖాస్తు చేసుకుందా మనుకుంది. అత్తమామలు, భర్త ఒప్పుకోలేదు. 'ఇలాంటివి మన ఇంటావంటా లేవు. గడప దాటకూడదన్నారు. ఎంతో శ్రమపడి వాళ్లని ఒప్పించింది. త్వరలోనే ఆ బృందానికి నాయకురాలిగా మారింది. పద్నాలుగు మంది సభ్యులున్న ఆ స్వయం సహాయక బృందాన్ని నడిపిస్తూ చిరుధాన్యాలని ప్రాసెస్ చేసే ఒక యూనిట్‌ని నడిపిస్తోంది. ఇందుకు కావాల్సిన చిరుధాన్యాలని వెయ్యిమంది రైతుల నుంచి సేకరిస్తూ వారికీ ఉపాధి కల్పిస్తోంది. జాన్ బీఏ చదివింది. ఆమె ఊరిలో ఆడవాళ్లు హైస్కూల్ కూడా దాటని వాళ్లే. వీళ్లలో చాలామంది వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. సాగు లాభ సాటిగా లేకపోవడంతో వస్త్ర పరిశ్రమల్లో రోజు కూలీలుగా కుదిరారు. వ్యవసాయ పనులకు దూరమైన అలాంటి వాళ్లందర్నీ ఏకం చేసి సహజ సమృద్ధ అనే స్వచ్ఛంద సంస్థ సహజ వనరుల్ని వాడుకుని ఉపాధి పొందేలా, సొంతంగా తమకాళ్లపై తాము నిలబడేలా శిక్షణ ఇచ్చింది. ఆ సంస్థే పెట్టుబడి పెట్టి చిరు ధాన్యాలని ప్రాసెస్ చేసే యూనిట్ ఏర్పాటు చేసింది. ఇది పూర్తిగా సౌరశక్తితో నడుస్తుంది. విద్యుత్ వినియోగం తక్కువ. మొదట మూడొందల మంది రైతుల నుంచి చిరుధాన్యాలని కొని ప్రాసెస్ చేసి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేసేవాళ్లు. తర్వాత వారితో కలిసి పనిచేయాలనుకొనే రైతుల సంఖ్య పెరిగింది. విత్తనాల కోసం మరొకరిపై ఆధారపడకుండా సొంతంగా ఒక సీడ్ బ్యాంకుని ఏర్పాటు చేసి రైతులకు సాయంగా ఉంటున్నారు. అని చెప్పింది జీజీ జాన్.

### వాస్తవాలు

'మా నాన్న ఆడపిల్లలకు చదువు ముఖ్యమని భావించారు. అందుకే బీఏ వరకూ చదివించారు. కానీ పెళ్లైన తర్వాత నా చదువు ఎక్కడా అక్కరకు రాలేదు. గ్రూపులో చేరిన తర్వాత మళ్లీ బుక్ కీపింగ్, లెక్కలు వంటి వన్నీ సొంతంగా నేర్చుకున్నా. మొదట్లో వద్దన్న మావారు ఇప్పుడు నా సామర్థ్యం చూసి మెచ్చుకుంటున్నారు. నాలానే ఎంతో మంది అమ్మాయిలు ఇంటికే పరిమితం అయ్యారు. వాళ్లూ బయటకు రావాలి. సొంతగా ఉపాధి బాట పట్టించాలనేది నా లక్ష్యం'

– జీజీ జాన్.





### ప్రశ్న సమాధానం

## జుట్టు ఒత్తుగా దృఢంగా పెరగాలంటే..

మీ జుట్టు ఒత్తుగా పెరగడానికి, కుదుళ్లను దృఢంగా మార్చుకోవడానికి ఈ ప్రొటీన్ మాస్క్‌ని ప్రయత్నించండి. ఒక బౌటిల్‌లో కప్పు పెరుగు తీసుకొని అందులో రెండు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె, ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ నూనెని వేయండి. అలాగే ఒక గుడ్డులోంచి తీసిన తెల్లసొనని కూడా జత వేయండి. ఈ మిశ్రమాన్ని బాగా షేక్ చేస్తే నురగ లాంటి పదార్థం వస్తుంది. దానిలో అర చెక్క నిమ్మరసాన్ని కలపండి. ఈ ప్యాక్‌ని మొదట జుట్టు కుదుళ్లకు పట్టించాలి. ఆపై మిగిలిన మిశ్రమాన్ని జుట్టంతా అప్లై చేసుకోవాలి. ఇలా ప్యాక్ వేసుకున్న తర్వాత జుట్టుని ముడి వేసుకుంటే మిశ్రమం కిందికి జారిపోకుండా ఉంటుంది. కనీసం 20 నిమిషాల పాటు అలాగే ఉంచుకొని ఆపై మొదట సాధారణ నీటితో శుభ్రం చేసుకొని.. ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి.

## పోపుల పెట్టెలోనే బోలెడు పోషకాలు

ధనియాలు, జీలకర్ర.. జీర్ణక్రియలకు తోడ్పడే ఎంజైమ్స్ ఉత్పత్తిలో ధనియాలు, జీలకర్ర సాయపడతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, ఐరన్ మెండుగా ఉంటాయి. వీటికి రోజూ ప్రాధాన్యమిస్తే అజీర్తి కడుపుబ్బరం, గుండెలో మంట, మలబద్ధకానికి దూరంగా ఉండొచ్చు. జీలకర్రలో తల్లిపాల ఉత్పత్తిని పెంచే ఔషధ గుణాలుంటాయి.

**ఆవాలు..** పుష్కలంగా ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు... వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. హృద్రోగ సమస్యలను దూరంగా ఉంచుతాయి.

**మిరియాలు..** నరాలవ్యవస్థ పనితీరును మెరుగుపరచి మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. ఆందోళన, ఒత్తిడిని దూరం ఉంచుతాయి.

**ఇంగువ..** దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఆస్తమాకి దివ్యౌషధం.

### వంటింటి చిట్కా

**మెంతులు..** రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. తల్లిపాల ఉత్పత్తిని పెంచే గుణాలు దీనిలో పుష్కలం. శిరోజాలు ఆరోగ్యంగా పెరగడంలోనూ పాత్ర పోషిస్తాయి.

**ఎండుమిర్చి...** దీనిలోని పోషకాలు బరువును అదుపులో ఉంచడంతోపాటు చర్మం, కురులను పరిరక్షిస్తాయి.



### హెల్ప్ డెస్క్

## సిజేరియన్ తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఈ రోజుల్లో సహజ కాన్పు ఊసేలేదు. తల్లి, బిడ్డ ఆరోగ్యంపై రిస్క్ లేకుండా ఉండేందుకు కొందరికి, అత్యవసర పరిస్థితుల్లో కొంతమందికి సిజేరియన్ చేయక తప్పడం లేదు. అయితే సిజేరియన్ తర్వాత ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి అనే దానిపై బాలింతలకు పెద్దగా అవగాహన లేదు. సిజేరియన్ తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే తల్లి, శిశువుకు అనారోగ్యం తప్పదంటున్నారు ప్రసూతి వైద్య నిపుణులు. సిజేరియన్ తర్వాత కుట్లు వేస్తారు. ఈ కుట్లు శరీరంలో కలిసిపోవడానికి కొన్నిరోజులు సమయం పడుతుంది. అలాగే సర్జరీ జరిగిన భాగాన్ని తడితగలకుండా జాగ్రత్తపడాలి. సర్జరీ తర్వాత పొట్టపై ఒత్తిడి పెంచే, బిగుతుగా ఉండే జీన్స్, లెగ్గింగ్స్ వేసుకోకూడదని, సిజేరియన్ తర్వాత మూడు నెలలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



సమంత కీలక పాత్రలో గుణశేఖర్ దర్శకత్వం వహించిన హిస్టారికల్ మూవీ 'శాకుంతలం' మరోసారి వాయిదా పడింది. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని చిత్ర బృందం తెలిపింది.



15

శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న 15వ చిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.



## దళపతి విజయ్, త్రిష నెంబర్ సెంటిమెంట్

దళపతి విజయ్ కథానాయకుడిగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'లియో' చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విజయ్‌తో తెరను పంచుకుంటున్నది త్రిష. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో నాలుగు బ్లాక్‌బస్టర్ హిట్స్ ఉన్నాయి. యాదృచ్ఛికంగా విజయ్, త్రిష ఇద్దరి కెరీర్‌లో 67వ చిత్రమిది కావడం విశేషం. ఈ విషయాన్ని తెలియజేస్తూ త్రిష అభిమానులు కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. తప్పకుండా ఈ మ్యాజిక్ నెంబర్ సంచలనాలు సృష్టిస్తుందని, ఈ జంట కాంబినేషన్‌లో మరో హిట్ ఖాయమని అభిమానులు చెబుతున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న 'లియో' చిత్రంలో విజయ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన భార్య పాత్రలో త్రిష నటించనుంది. అర్జున్ సర్జా, గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రియా ఆనంద్ వంటి భారీ తారాగణంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



## 'రైటర్ పద్మభూషణ్' సినిమా మహిళల కోసం ఉచిత ప్రదర్శన

హీరో సుహాస్ నటించిన సినిమా 'రైటర్ పద్మభూషణ్' రిలీజై విజయం సాధించింది. మూడు రోజుల్లోనే ప్రాఫిట్ జోన్‌లోకి వెళ్లింది. ఫ్యామిలీ ఆడియోన్స్ రైటర్‌కే ఓటేస్తున్నారు. రైటర్ ఇంతపెద్ద విజయం సాధించిన సందర్భంగా చిత్రబృందం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల కోసం రేపు ఈ సినిమాను ఉచితంగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లోని 38 థియేటర్‌లలో నాలుగు షోలలో మహిళలు ఉచితంగా సినిమాను చూడొచ్చు. అయితే ఆ థియేటర్‌ల లిస్ట్ ఇంకా బయటకు రాలేదు. చిత్రబృందం ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు రైటర్ సినిమా దాదాపు రూ.6 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించింది.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 9 నుంచి జరగనుంది.

# మార్చి 4 నుంచి డబ్ల్యూపీఎల్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) అరంగేట్రం సీజన్‌కు రంగం సిద్ధమైంది. ముంబై వేదికగా మార్చి 4 నుంచి 26 వరకు డబ్ల్యూపీఎల్ తొలి సీజన్ జరుగనుంది. గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో సీజన్‌కు తెరలేవనుంది. ఈ విషయాన్ని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. 'మహిళల ఐపీఎల్ లీగ్‌కు ముంబైలోని బ్రబౌర్న్, డీవై పాటిల్ స్టేడియాలు ఆతిథ్యమిస్తాయి.ఈ నెల 13న మహిళల ఐపీఎల్ వేలం పాట జరుగుతుంది. దీనికి కోసం ఇప్పటికే దాదాపు 1500మంది ప్లేయర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఈ అరంగేట్రం సీజన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి' అని అన్నాడు. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన టీమ్ నేరుగా ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది.





## అరోన్ ఫించ్ సంచలన ప్రకటన.. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై..!

ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్, టీ20 జట్టు కెప్టెన్ అరోన్ ఫించ్ సంచలన ప్రకటన చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. గతేడాది సెప్టెంబర్‌లో వన్డే క్రికెట్ నుంచి తప్పుకున్న ఫించ్ ప్రస్తుతం కేవలం టీ20లకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా అన్ని ఫార్మాట్లలో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. 'టీ20 ప్రపంచకప్ వరకు నేను ఆడలేకపోవచ్చు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయం అనిపించింది' అని ఫించ్ వెల్లడించారు.

### నేటి మ్యాచ్‌లు

జింబాబ్వే x వెస్టిండీస్
(మ.1.30 నుంచి)



బి ఆర్ ఎస్ మేనిఫెస్టో లో పెట్టిన అంశాలను ఈ బడ్జెట్ లోనూ కేసీఆర్ పూర్తి స్థాయిలో నెరవేర్చకపోవటం ప్రజలను మళ్లీ మోసం చేయటమే. బడ్జెట్ కేటాయింపుల్లో 50 శాతం కూడా ఖర్చు కావటం లేదు.

- కాసాని జ్ఞానేశ్వర్, టీటీడిపి అధ్యక్షుడు

LISTEN WATCH

# అప్పులకుప్పగా మారిన తెలంగాణ

**- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న**

తెలంగాణ వంటి ధనిక రాష్ట్రాన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన 9వ బడ్జెట్‌లో అన్నీ మోసపూరితంగా వున్నాయన్నారు. బి ఆర్ ఎస్ భాషలో చెప్పాలంటే బడ్జెట్ కొత్త కారుకు పాత ఇంజన్ బిగించినట్టుగా వుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జ్యోత్స్న మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించినట్టు వుందని విమర్శించారు.

రాష్ట్రంలో 60 శాతంకు పైగా వున్న బీసీలకు కేవలం 2.5 శాతం కేటాయింపులు మాత్రమే జరగటం దారుణమన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే బి ఆర్ ఎస్ బడ్జెట్ లో మహిళల కోసం ఒక్క శాతం లోపే కేటాయింపు జరిపిందన్నారు. అత్యంత ప్రధానమైన విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు రెండంకెలు దాటకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. ఆయా రంగాలకు గత ఏడాది చేసిన 7 శాతం కేటాయింపులను ఈ ఏడాది 6 శాతం కు తగ్గించారని చెప్పారు. విద్యారంగానికి కనీసం 30 శాతం కేటాయింపులు ఉండాలన్న కొఠారి కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో 8,980 పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు సైతం లేవని చెప్పారు. గత 8 సంవత్సరాలుగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయిస్తున్నా నిధులు ఏమవుతున్నాయని ఆమె ప్రశ్నించారు.

బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన నిరుద్యోగ భృతికి రూ.1,810 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క రూపాయీ వ్యయ, చేయలేదని జ్యోత్స్న చెప్పారు. దళిత బంధుకోసం గత బడ్జెట్‌లో




కేటాయించిన రూ. 17,700 కోట్లు కేటాయించి, దానిని 11 వేల కోట్లకు కుదించారని, అయినా ఒక్క రూపాయీ వ్యయం చేయలేదని ఆమె తెలిపారు. గత బడ్జెట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం రూ.12 వేల కోట్లు కేటాయించారని, ఇప్పటివరకు ఎంతమందికి వాటిని ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 22 లక్షల మంది గృహవసతి లేనివారున్నారని సమగ్ర కుటుంబ సర్వే స్పష్టం చేస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. లక్ష గృహాలు నిర్మించి, వాటిలో కేవలం 11 వేల ఇళ్లను మాత్రమే లబ్దిదారులకు పంపిణీ చేశారని చెప్పారు. రాష్ట్రంలో పేదలందరికి గృహవసతి కల్పించేందుకు ఎన్ని సంవత్సరాలు పడుతుందని ఆమె ప్రశ్నించారు.

మహిళా విశ్వవిద్యాలయం కోసం గత ఏడాది కేటాయించినట్టు చెబుతున్నా వంద కోట్ల రూపాయలను కాకి ఎత్తుకు పోయిందా అని ఆమె ఎద్దేవ చేశారు. బడ్జెట్ లో మరోసారి వందకోట్లు కేటాయింపు జరపటం విడ్డూరంగా వుందన్నారు. గతంలో కేటాయించిన వంద కోట్లు డిల్లీ లిక్కర్ స్కామ్‌కు మళ్లించారన్న అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేశారని ఆమె ధ్వజమెత్తారు. గత బడ్జెట్లో రూ. 3వేల కోట్లు కేటాయించి కేవలం రూ.200 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. రైతుల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని, అందువల్లే ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ ఒక ప్రహసనంగా మారిందన్నారు. రుణమాఫీ హామీ అమలు చేయకపోవటంతో 16 లక్షల మంది రైతులు బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కి రూ.17,991 అవసరం అయితే, తాజా బడ్జెట్ లో కేవలం రూ.6,385 కోట్లు మాత్రమే కేటాయించటం ఏమిటని ఆమె ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఏడాదికి లక్ష ఆసరా పెన్షన్ ల వంతున తొలగించారని జ్యోత్స్న ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ లో వున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా వుందని కెసిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమె చెప్పారు. ఏ రంగంలో ఆదర్శంగా వుందని ఆమె ప్రశ్నించారు. లిక్కర్ అమ్మకాలు నాలుగు రేట్లు పెరిగిందనా, మహిళలపై అఘాయిత్యాలు పెరగటంలోనా, ఆపరేషన్ లు వికటించి మహిళా తల్లులు మరణించటంలోనా? దేనిలో ఆదర్శంగా వుందో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజలంతా బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఎదురుచూస్తున్నారని ఆమె చెప్పారు.

**బీసీలకు ద్రోహం : బుగిడి అనూప్ కుమార్**

బి ఆర్ ఎస్ పార్టీ బడ్జెట్ లో బీసీ లకు కేటాయింపులు లేకుండా చేసి ద్రోహం చేసిందని టిడిపి నాయకుడు బుగిడి అనూప్ కుమార్ విమర్శించారు. బీసీ, ఎంబిసి కార్పొరేషన్‌లకు చైర్మన్‌లను ఎందుకు నియమించలేదన్నారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు గత మూడు సంవత్సరాలుగా నిధులు కేటాయింపు జరగటం లేదని చెప్పారు. ఎంబిసి కార్పొరేషన్ కు గత 5 సంవత్సరాలలో మొత్తం రూ.3,005 కోట్లు కేటాయించి కేవలం రూ.7.09 కోట్లు మాత్రమే వ్యయం చేశారని ఆయన పేర్కొన్నారు.

## మైసమ్మ ఆలయంలో రావుల ప్రత్యేక పూజలు



మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ మండలం, మైసిగండి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంగలి శ్రీధర్, సురేందర్ గౌడ్, మహమ్మద్ షుకూర్,పోల్కర్ సాయిరాం, కుమార్ గౌడ్, నరేష్ యాదవ్, శేఖర్ యాదవ్, గణేష్, జయేందర్, అమరేందర్ పాల్గొన్నారు.

## నారాయణ పేట్‌లో టిడిపి జండాదిమ్మ ధ్వంసం



బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కొంతమంది అధికారం అహంతో గత కొంతకాలంగా టిడిపి జండా దిమ్మలను కూలుస్తున్నారని నారాయణ పేట లో పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. తాజాగా నారాయణ్ పేటలోని గోపాల్ పేట్ వీధి కూరగాయల, ఆర్కే కు వెళ్ళే రహదారిపై గత 30 ఏళ్లుగా వున్న జండా దిమ్మను కూల్చివేశారు అని తెలుగుదేశం నాయకులు తెలిపారు. జండా దిమ్మను కూల్చివేసిన ప్రాంతాన్ని వారు మంగళవారం పరిశీలించారు. గతంలో ప్రభుత్వాలు పాలకులు ఇదేవిధంగా ప్రవర్తించి వుంటే టి. ఆర్. ఎస్.పార్టీ ఆవిర్భవించేదా? అని వారు ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులను కనుమరుగు చేసినట్లు మీరు తెలుగు దేశం జెండా దిమ్మలను ధ్వంసంచేసి కనుమరుగు చేస్తున్నారని వారు విమర్శించారు. గతంలో కోటకొండ గ్రామంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ఇలానే కబ్జా చేశారని వారారోపించారు. రాజకీయంగా మీ అదినాయకునికి మీకు ఒక వేదికను ఇచ్చిన తెలుగు దేశం పార్టీ పై ఇలా విషం కక్కడం ఎంతవరకు సమంజసం? అని వారు.బి ఆర్ ఎస్ నాయకులను ప్రశ్నించారు. గతంలో ఇలాంటి చర్యలను అరికట్టే నెపంతో పోలీసులకు పిర్యాదు చేసినా నేటికీ తెలుగు దేశం పార్టీ జెండాకట్టల ధ్వంసం ఆగలేదన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో బి. అర్. ఎస్. పునాదులు కదులుతాయి, ఆ రోజు ఇంకెంతో దూరం లేదని వారు హెచ్చరించారు. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ చర్యకు పాల్పడినవారు వెంటనే కూలగొట్టిన జెండాకట్టలను యదావిధిగా పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు వినయ మిత్ర యాదవ్, రాఘవ రావ్ చౌదరి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్ గణప, ఓం ప్రకాష్,మనోహర్ చౌదరి, గోగొళ్ల శివకుమార్ ,వీరన్న ఆవిటి, కొప్పు రమేష్ యాదవ్ ,శ్రీకాంత్ నట్వా,మంగలి గోపి, బన్నయ్య స్వామి, కిష్టప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిత్తూరులో హెూరెత్తిన యువగళం!

## 12వరోజు పాదయాత్రకు జన నీరాజనం





చిత్తూరులో వరుసగా రెండోరోజు కూడా యువనేత లోకేష్ పాదయాత్రకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. చిత్తూరులోని కొంగారెడ్డిపల్లి విడిది కేంద్రం నుంచి యువనేత 12వరోజు యువగళం పాదయాత్రను ప్రారంభించారు. బహిరంగసభలో ప్రజలనుద్దేశించి మాట్లాడిన లోకేష్ జగన్మోహన్ రెడ్డి కక్షసాధింపు చర్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు నగరం సంజయ్ గాంధీనగర్‌లో అన్నాక్యాంటీన్ మూసేసి సచివాలయాన్ని





యువనేత పరిశీలించారు. సచివాలయం సిబ్బంది అనుమతి తీసుకుని లోపలికి వెళ్ళిన లోకేష్ అక్కడి సిబ్బందితో మాట్లాడారు. లోకేష్ పక్కన ఉన్న టిడిపి నాయకులు స్థానికంగా ఉన్న పరిస్థితులపై లోతుగా వివరాలు కోరగా. వారిని లోకేష్ వారించారు. మనతో ఈ పిల్లలు మాట్లాడితే వీరి ఉద్యోగాలు సైకో జగన్ రెడ్డి తీసేస్తాడంటూ వారితో సంభాషణను కట్ చేశారు. ఎంతోమంది పేదల ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్లను మూతవేసిన పాపం జగన్ రెడ్డిని వదలదని లోకేష్ ఆవేదన చెందారు. రాష్ట్రంలో పెట్రోల్. డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న విషయాన్ని లోకేష్ తన పాదయాత్రలో ఎండగడుతున్నారు. పలమనేరు





నియోజకవర్గ పాదయాత్ర సందర్భంగా కర్ణాటక భూభాగంలో తన వాహనానికి డీజిల్ నింపుకుని ధరల వ్యత్యాసాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు చూపిన లోకేష్...ఈ రోజు చిత్తూరు పట్టణంలో రోడ్డు పక్కన ఉన్న పెట్రోల్ బంకు దగ్గర ఆగారు. అక్కడ ఉన్న ధరల పట్టికను చూపిస్తూ మరోసారి డీజిల్. పెట్రోల్ ధరల పెంచి ఏవిధంగా దోపిడీ చేస్తుంది స్థానికులకు వివరించారు.

**యువగళం సభకు పోలీసుల ఆటంకాలు:**

చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లిలో ఓ ప్రైవేటు స్థలంలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చిత్తూరు పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు కలిగించారు. బస్టాండ్. ప్రధాన కూడళ్ల నుండి వచ్చే టీడీపీ కార్యకర్తలు. నాయకులకు ట్రాఫిక్ ఆంక్షలు విధించి సభకు రాకుండా అడ్డుకున్నారు. సభా ప్రాంగణానికి వచ్చే రోడ్లన్నింటినీ పోలీసులు బారికేడ్లతో మూసేశారు. దీనివల్ల వేలాది మంది పార్టీ కార్యకర్తలు సభాప్రాంగణానికి రాలేని పరిస్థితులు కల్పించారు. ఇదేంటని ప్రశ్నించిన కార్యకర్తలు. నాయకులపై పోలీసులు దౌర్జన్యం చేశారు. మెయిన్ రోడ్డుకు సంబంధం లేని స్థలంలో ఏర్పాటు చేసిన సభకు ట్రాఫిక్



ఆంక్షలు ఎందుకు పెట్టారో అర్థంకావడం లేదని టీడీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తంచేశారు. దారి తెలియని వాళ్లు సభకు రాకుండానే వెనుదిరిగి వెళ్లగా. తెలిసిన వాళ్లు ఏదోఒక విధంగా పోలీసులను తప్పించుకుని సభకు వచ్చారు.

## సైకో జగన్ పిల్లల ఉద్యోగాలు పీకేస్తాడు

**- యువగళం పాదయాత్రలో నారా లోకేష్**



యువగళం పాదయాత్ర మంగళవారం చిత్తూరు పట్టణంలో సాగింది. సంజయ్ గాంధీనగర్ లో వైసిపి ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్ లోనే సచివాలయం ఏర్పాటు చేసింది. సచివాలయం సిబ్బంది అనుమతి తీసుకుని లోపలికి వెళ్ళిన లోకేష్ అక్కడి పరిస్థితులు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. లోకేష్ పక్కన ఉన్న టిడిపి నాయకులు మరిన్ని వివరాలు సిబ్బంది అడిగారు. వారిని లోకేష్ వారించారు. మనతో ఈ పిల్లలు మాట్లాడితే. వీరి ఉద్యోగాలు సైకో జగన్ రెడ్డి తీసేయిస్తాడు, అంటూ ఆ సంభాషణని ఆపేశారు లోకేష్. ఎంతోమంది పేదల ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్లను మూతవేసిన పాపం జగన్ రెడ్డికి వదలదని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ 'పెట్రో' దోపిడి



ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ విషయాన్ని నారా లోకేష్ తన పాదయాత్రలో ఎండగడుతున్నారు. మొన్న కర్ణాటకలో తన వాహనానికి డీజిల్ నింపుకుని ధరల వ్యత్యాసాన్ని ప్రజలకు చూపించారు. ఈ రోజు చిత్తూరు పట్టణంలో పాదయాత్ర కొనసాగిస్తున్న లోకేష్ రోడ్డు పక్కన ఉన్న పెట్రోల్ బంకు దగ్గర ఆగారు. అక్కడ ఉన్న ధరల పట్టికను చూపిస్తూ మరోసారి డీజిల్, పెట్రోల్ ధరల రూపంలో జగన్ రెడ్డి దోపిడీని ప్రజలకు తెలియజెప్పారు.

